RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 217 శుక్రవారం, డిసెంబర్ 19 2025, పేజీలు - 8 వెల : 3/-




## పంచాయతీ ఎన్నికల ఫలితాలు మా రెండేళ్ల పాలనపై

# తీర్పుగా భావిస్తున్నాం

హైదరాబాద్: ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లు అయిన తర్వాత జరిగిన ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్?ను ఆదరించారని సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధించిందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై మాట్లాడారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో 12,702 పైగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయని చెప్పారు. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్? కార్యకర్తలందరికీ ధన్యవాదాలు చెప్పారు. 7,522 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్? పార్టీ గెలిచిందని, 820 సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలిచారని వివరించారు. 62 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. చాలా గ్రామాల్లో బీఆర్ఎస్, బీజేపీ కలిసి పని చేశాయని, సహకరించుకున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి 33 శాతం సీట్లను గెలుచుకున్నాయని పేర్కొన్నారు.87 శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్? ఆధిక్యం : '94 శాసనసభ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. 87 శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్? ఆధిక్యం సాధించింది. బీఆర్ఎస్ 6 నియోజకవర్గాల్లో మెజార్టీ స్థానాలు సాధించింది. ముథోల్? నియోజకవర్గంలో బీజేపీ అధిక స్థానాలు గెలిచింది. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఇప్పుడు 21 నియోజ కవర్గాల్లో ఆధిక్యం సాధించాం. రెండు ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యం సాధించాం. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తున్నాం. ఈ ఎన్నికల్లో ఎలాంటి అధికారిక దుర్వినియోగానికి ప్రభుత్వం పాల్పడలేదు. పూర్తిగా స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయి.' అని



సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.సొంత పార్టీ ఎమ్మెల్యేలనే తమవారు కాదంటున్నారు : స్పీకర్ నిర్ణయంపై బీఆర్ఎస్ నేతల మాటలు వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగంపై అవగాహన లేనట్లుగా బీఆర్?ఎస్? నేతలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. సొంత పార్టీ ఎమ్మెల్యే లనే తమవారు కాదని బీఆర్?ఎస్? నేతలు అనటం హాస్యాస్ప దమని అన్నారు. ప్రధాని మార్పు గురించి నాకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు.గాంధీ పేరును తొలగించడం దారుణం : ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించటం దారుణమని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహించారు. కేంద్రంలోని బీజేపీ రాహుల్?గాంధీపై కోపంతో రాజకీయం చేస్తోందని ధ్వజమెత్తారు. గాంధీ అనే పేరు ఎక్కడా కనిపించకూడదని కేంద్రంలోని బీజేపీ దురాలోచన అని విమర్శించారు. 2029 ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు వస్తాయని, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్? 2/3 వంతు సీట్లు, బీఆర్ఎస్-బీజేపీకి కలిపి 1/3 వంతు సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య అవగాహన భవిష్యత్ పొత్తుకు ఇదే నిదర్శనమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## మాతృభూమి సేవలోనే

# నిజమైన ఆనందం

క ృష్ణా?జిల్లా గుడివాడ , డిసెంబరు18: జై ఆంధ్ర ఉద్యమ కాలం నుంచి గుడివాడ అంటే తనకు చాలా ఇష్టమని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. విద్యార్థి ఉద్యమంలో ఎక్కువగా గుడివాడ వచ్చానని పేర్కొన్నారు. కన్నతల్లి, జన్మ భూమిని మర్చిపోకుండా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు వెంకయ్య నాయుడు.(గురువారం) గుడివాడలో వెంకయ్య నాయుడు పర్యటించారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గాడ్ ఆఫ్ హానర్‌తో వెంకయ్య నాయుడుకు ఘన స్వాగతం పలికారు కళాశాల ఎన్సీసీ విద్యార్థులు. కళాశాల వజ్రోత్సవ పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, డాక్టర్ కామినేని శ్రీనివాస్, నాట్స్, ఐఎంఏ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్ేగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. బాల్య దశలో తన జీవన శైలిని సభ ముఖంగా వివరించారు.మూలాలను మర్చిపోకూడదు: వెంకయ్య నాయుడు'ఏ వ్యక్తి తన మూలాలను మర్చిపోకూడదు. విదేశాలకు వెళ్లి సంపాదించుకోవడం కంటే మాత ృమూర్తి, మాత ృదేశానికి సేవ చేయడంలో వచ్చే ఆనందం వేరు. జీవన శైలి, మారిన ఆహారపు అలవాట్లతో పలు కొత్త రోగాలు వస్తున్నాయి. ప్రక ృతి సమతుల్యత కనుమరుగవుతున్న రోజుల్లో ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించాలి. సేవా ద ృక్పథంతో కూడిన వైద్యాన్ని వైద్యులు అందించాలి. స్మార్ట్ ఫోన్లు, విద్యుత్ పరికరాలను వాడటం, జంక్ ఫుడ్‌తో సమతుల్యత దెబ్బ తింటుంది. ప్రక ృతి అందించిన వాటిని సద్వినియోగం చేసుకోవాలి. కుటుంబ వ్యవస్థను కాపాడుకుంటూ నేటి యువతరం ముందుకు వెళ్లాలి' అని వెంకయ్య నాయుడు సూచించారు.



## తెలంగాణ విద్యుత్ రంగంపై కేంద్రమంత్రి

# కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 18: తెలంగాణ విద్యుత్ రంగం ఆర్థికంగా సంక్షోభంలో ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. గత, ప్రస్తుత ప్రభుత్వాల అప్పులు తడిసి మోపెడయ్యాయని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు విద్యుత్ ఉత్పత్తి విషయంలో అన్ని రకాలుగా సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. తెలంగాణలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, పంపిణీ సంస్థల.. అప్పుల బాటలో, నష్టాల ఊబిలో పేరుకుపోయాయని.. వేలకోట్ల రూపాయల అప్పుల భారాన్ని మోయలేక నడ్డి విరుగుతోందని అన్నారు. విద్యుత్ సంస్థలు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేసిందని.. రూ.30 వేల కోట్లకు పైగా అప్పు ఉందని చెప్పారని కేంద్ర మంత్రి తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కంపెనీకి 47 వేల కోట్ల రూపాయలు అప్పు ఉందన్నారు. విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోందని.. విద్యుత్ సంస్థల అప్పుల పరిస్థితి కూడా పెరుగుతోందని తెలిపారు. ఒకపూట వర్షాలు, గాలులు వస్తే హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఆగిపోతుం దన్నారు. కంపెనీలను ఆహ్వానిస్తున్న తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యుత్ లేకపోతే కంపెనీలు రావన్నారు. పాత బకాయిల విషయంలోనూ ఎటువంటి ఆలోచన చెయ్యడం లేదని విమర్శించారు. నిధులు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందంటూ వ్యాఖ్యలు చేశారు.గ్లోబల్ హబ్‌గా మారాలంటే విద్యుత్ చాలా కీలకమని చెప్పుకొచ్చారు. కొత్త డిస్కంల ఏర్పాటుపై కాకుండా.. విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలన్నారు. మనిషి మనుగడ, వ్యవస్థ మనుగడకు విద్యుత్ అత్యంత కీలకమని చెప్పుకొచ్చారు. విద్యుత్ ప్రాథమిక అవసరంగా మారిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. 74 శాతం విద్యుత్ థర్మల్‌తోనే జరుగుతోందని అన్నారు. గతంలో ఏపీ, తెలంగాణలో విద్యుత్ కోతలు ఉండేవని గుర్తుచేశారు. మోదీ పీఎం కాకముందే విద్యుత్ కోసం ఆందోళనలు జరిగాయన్నారు. ఇపుడు 24/7 విద్యుత్ సరఫరా జరుగుతోందన్నారు. ఇప్పుడు వన్ నేషన్ – వన్ గ్రిడ్‌తో అనుసంధానం జరిగిందని చెప్పారు. తెలంగాణలో విద్యుత్ కేబుల్స్ వ్యవస్థ బలోపేతం కోసం కొత్త టెక్నాలజీ అందించామన్నారు. కేంద్రం తెలంగాణాకు అనేక రకాలుగా సహకారం అందించిందని తెలిపారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 4 వేల మెగావాట్ల పవర్ జనరేషన్ చెయ్యాలని కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు. సింగరేణి కంపెనీ డీఎమ్ఎఫ్ కింద నిధులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని కేంద్రమంత్రిపేర్కొన్నారు.ఎమ్మెల్యేల అనర్హత అంశంపై.ఎమ్మెల్యేల విషయంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయం దురదృష్టకరమని కేంద్రమంత్రి అన్నారు. ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ ఇచ్చిన తీర్పును పునరాలోచన చేయాలని కోరారు. పార్టీలు మారినట్టు ఎమ్మెల్యేలు, పత్రికలు ప్రకటించాయని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేశా రన్నారు. రాజ్యాంగంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గౌరవం లేదని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ.. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే పని చేస్తోం దన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో గతం కంటే బీజేపీకి చాలా బలం పెరిగిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.



## తెలంగాణ గ్రూప్ 3 ఫలితాలు విడుదల




హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో మరో కీలక అడుగు పడింది. గ్రూప్ 3 సర్వీసెస్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ప్రొవిజనల్ ఎంపిక జాబితాను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. 2022 లో 1388 పోస్టుల భర్తీకి గ్రూప్ 3 నోటిఫికేషన్ వెలువడింది. గత ఏడాది నవంబర్ 17,18 తేదీల్లో పరీక్షలు జరిగాయి. కోర్టు కేసులు, గ్రూప్-1,2 వివాదాల కారణంగా గ్రూప్-3 ఫలితాలు ఆలస్యంగా విడుదల చేశారు.గ్రూప్ 3 పరీక్ష మొత్తం 1388 పోస్టుల భర్తీకి నిర్వహించగా 1370 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు ప్రకటించింది. ఈ ఏడాది మార్చి 14,న ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ () ఆధారంగా ఈ ఎంపిక జరిగింది. ఎంపికైన అభ్యర్థుల హాల్ టికెట్ నంబర్లను కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ప్రస్తుతం విడుదల చేసిన ఈ ఫలితాలు కోర్టులలో పెండింగ్‌లో ఉన్న రిట్ పిటిషన్లతుది తీర్పునకు లోబడి ఉంటాయని కమిషన్ స్పష్టం చేసింది. ఒకవేళ అభ్యర్థులు ఎవరైనా తప్పుడు సమాచారం అందించినట్లు తేలితే, వారి ఎంపికను ఏ దశలోనైనా రద్దు చేసే అధికారం కమిషన్‌కు ఉంటుందని ప్రియాంక అలా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఖమ్మంలో గంజాయి

# లేకుండా చేసా

ఖమ్మం, డిసెంబర్ 18: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు అడిగినవన్నీ ఇస్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. (గురువారం) ఖమ్మం నగరంలో సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్ేగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కబ్జా చేసే వాళ్ళని, గొడవలు చేసే వాళ్ళని, గంజాయి బ్యాచ్‌లను ఖమ్మంకు దూరం చేయమని ప్రజలు అడిగినట్లు తెలిపారు. ఖమ్మంలో గంజాయి కూడా లేకుండా చేస్తా అని.. కబ్జాలు కూడా లేకుండా చేస్తానని మాట ఇచ్చానని అన్నారు.గతంలో కాంగ్రెస్ నాయకుల మీద ఒక్కొక్కరిపై 100 కేసులు పెట్టారని గుర్తుచేవారు. కాంగ్రెస్ కార్యకర్త ప్రతి ఒక్కరికి అండగా నిలబడతా అని హామీ ఇచ్చారు. స్కూల్స్, కాలేజ్ చుట్టు పక్కల గంజాయి అమ్ముతున్నారని మండిపడ్డారు. గంజాయి విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలకు ఉపయోగపడే పని ఏదైనా చేస్తా అని స్పష్టం చేశారు. ఖమ్మం పట్టణంలో 5 లక్షల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారని అన్నారు. నాయకులు వెంట పడి మరీ పనులు చేపించుకోవాలని... లేకపోతే ప్రజలు మొహాలు చూడరన్నా రు. ప్రజల మనసులు గెలవాలన్నారు. గంజాయి అమ్మే వాళ్ళని, కబ్జా చేసే వాళ్ళని ఎవరు గెలిపించరని అన్నారు. రాజకీయాలకతీతంగా పార్టీలకు అతీతంగా అభివ ృద్ధి సంక్షేమం కొనసాగిస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.



## చంద్రబాబుకు ప్రతిష్టాత్మక అవార్డు

### బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రతిష్టాత్మక ఈ పురస్కారం లభించింది. ఆయనకు టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్‌కు చెందిన ఎకనామిక్ టైమ్స్ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు దక్కింది. ఈ విషయాన్ని మంత్రి నారా లోకేష్ ఎక్స్ ద్వారా ప్రకటించారు. 'ఈ ప్రతిష్టాత్మక అవార్డు చంద్రబాబుకు రావడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం. రాష్ట్రానికి, మా కుటుంబానికి ఈ అవార్డు ఎంతో ప్రతిష్ఠాత్మకం. సీఎం చంద్రబాబు సంస్కరణలను ధ్కైర్యంగా ముందుకు తీసుకెళ్లారని జ్యూరీ ప్రశంసించింది. పాలనలో సంస్కరణలు, వేగం, విశ్వాసంపై చూపిన నిబద్ధతకే ఈ అవార్డు నిదర్శనం. రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయకత్వం దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తోంది.. పెట్టుబడుల ఆకర్షణ, సంస్కరణాత్మక పాలనకుఆదర్శంగా నిలుస్తున్నారు. సంస్కరణలే మార్గం- పాలనలో విశ్వాసమే మా లక్ష్యం' అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.'దేశంలో ప్రముఖ దినపత్రిక ది ఎకనామిక్ టైమ్స్ అందించే అవార్డు ఈసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వరించింది. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ.. 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇస్తున్నట్టు ఎకనామిక్ టైమ్స్ ప్రకటించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డును దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, న్యాయవేత్తలతో కూడిన అత్యున్నత స్థాయి జ్యూరీ ఎంపిక చేసింది' అన్నారు.

## సవాళ్లు ఎదురైనా మద్దతిస్తున్న

# ఓటర్లకు ధన్యవాదాలు

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 18 :** బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో పార్టీ మద్దతుతో కొత్తగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. పార్టీ విజయం కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడి పని చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. సవాళ్లు ఎదురైనప్పటికీ, గ్రామ స్థాయిలో బీఆర్ఎస్‌కు నిరంతరం మద్దతు ఇస్తున్నందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. యాదాద్రి జిల్లాలో 161 మంది సర్పంచులు గెలిచినందుకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 150 మంది సర్పంచులు గెలిస్తే కూడా అధికార బలంతో దుర్వినియోగం చేసి వారు ఓడినట్లుగా చూపించారు. వారి కోసం కోర్టు వెళ్లనున్నట్లు చెప్పారు.బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినట్లు స్పీకర్‌కు కనిపోయించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఏది చేబితే స్పీకర్ అదే చేస్తున్నారన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఆడ కాదు మగ కాదు అని దుయ్యబట్టారు. 70 సంవత్సరాల వయస్సున పోచారం శ్రీనివాసరెడ్డి స్పీకర్, మంత్రి చేసి కూడా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారన్నారు.



## సీఈసీ జ్ఞానేష్ కుమార్

# రాష్ట్రానికి రాక

హైదరాబాద్, డిసెంబర్ 18: భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ (డిసెంబర్ 19)న హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో హైదరాబాద్ విమానాశ్రయానికి వస్తారు. సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీశైలానికి బయలుదేరి వెళతారు.డిసెంబర్ 20న ఉదయం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మహా ఆరతి కార్యక్రమంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ సందర్శనలో హైదరాబాద్‌లోని చారిత్రక ప్రదేశాలైన గోల్కొండ కోట, చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం వంటివి కూడా సందర్శించే అవకాశం ఉంది.అనంతరం డిసెంబర్ 21న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో తెలంగాణకు చెందిన బూత్ లెవల్ ఆఫీసర్ల సమావేశమై.. జ్ఞానేష్ కుమార్ ఎన్నికల ప్రక్రియపై మార్గదర్శకాలు, దిశానిర్దేశం చేయనున్నారు.ఈ సమావేశం ఎన్నికల విధానాలను మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని చెబుతున్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ సందర్శన రాష్ట్ర ఎన్నికల యంత్రాంగానికి మరింత ఊతమివ్వనుందని భావిస్తున్నారు.



# డ్రైనేజ్ సమస్యను గాలికి వదిలేసిన శంకర్ పల్లి మునిసిపల్ అధికారులు

**..క్రిస్టల్ కాలనీలోని సమస్యల గురించి విన్నవించి రెండు నెలలు గడిచిన స్పందన శూన్యం**

**- కాలనీవాసులు, విద్యార్థులు ముక్కు మూసుకోని మురుగు నీటిలో నడుస్తున్న వైనం.**







**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
శంకర్ పల్లి మున్సిపాలిటీ లోని క్రిస్టల్ టౌన్షిప్ లో డ్రైనేజ్ పైప్ లైన్లు పగిలి మురుగునీరు నిత్యం రోడ్ల పైన ప్రవహిస్తూ దుర్గంధాన్ని వెదజల్లడం జరుగుతున్నది. దీంతో కాలనీలో దోమలు, ఈగలు పెరిగి కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారు. కాలనీలో నూతన డ్రైనేజీ పైపులైన్ల ఏర్పాటు,మరియు సిసి రోడ్ల నిర్మాణం గురించి గత అక్టోబర్ మాసంలో కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ యోగేష్ కుమార్ కలిసి కాలనీలోని పలు సమస్యల గురించి విన్నవించి వినతిపత్రం ఇచ్చిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదనీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే అంశంపై మునిసిపల్ కమిషనర్ కు కాలనీవాసులు అనేకమార్లు ఫోన్ చేసిన, వాట్సాప్ మెసేజ్లు చేసిన ఏ మాత్రం స్పందించడం లేదు,తద్వారా కాలనీలో డ్రైనేజీ సమస్య రోజు రోజుకి జటిలం కావడం జరుగుతుందనీ కాలనీవాసులు వాపోతున్నారు. రోజు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు,విధులకు వెళ్లే ఉద్యోగులు వరి చేను కరిగేటిని తలపించే బురుజలో నడుస్తూ నారక యాతన అనుభవించడం జరుగుతుందనీ, మట్టి రోడ్లు బురజమయం కావడంతో కాలనీలోకి వాటర్ బబుల్స్ తీసుకొచ్చే ఆటోలు సహితం రావడం లేదని కాలనీ వాసులు చెబుతున్నారు. కాబట్టి ఈ సమస్యను మున్సిపల్ సిబ్బంది పట్టించుకోనందున, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని కాలనీవాసులు భావిస్తున్నారు.

# అంగన్వాడి చిన్నారులకు పోషకాహార కిట్ల పంపిణీ



**వస్తవతెలంగాణ డైలీ న్యూస్ 19/.**కంటోన్మెంట్ ఒకటో వార్డులోని బాపూజీ నగర్ లో గల అంగన్వాడి కేంద్రంలో గురువారం చిన్నారులకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. డ్రై ఫ్రూట్స్ తో పాటు చాక్లెట్లు బిస్కెట్లు, పిల్లలకు పెన్నులు పెన్సిళ్లు సైతం అందజేశారు. అంగన్వాడి కేంద్రాల్లో చదివే పేద పిల్లలకు ప్రతి ఒక్కరు తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో నేతలు సాయిబాబా యాదవ్, నరసింహ , అజిత్ కళ్యాణ్ చరణ్ సింగ్, అంగన్వాడి కేంద్రం ఉపాధ్యాయురాలు కళ, వార్డు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోమతి, ఆశా వర్కర్ గౌతమి, ఆర్ పి అనూష పాల్గొన్నారు

# 3 లక్షల 25 వేల రూపాయల LOC అందజేత




**వస్తావా తెలంగాణ డైలీ న్యూస్ కంటోన్మెంట్ నియోజకవర్గ 19/.**పరిధిలోని మోండా డివిజన్ కుమ్మరిగూడకు చెందిన రాగి రమేష్ సతీమణి లక్ష్మీ గారు అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పటల్ లో చేరి చికిత్స ఖర్చుల కోసం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ని సంప్రదించడంతో ఎమ్మెల్యే తన కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ఏల్ ఓ సి కోసం దరఖాస్తు చేయడం జరిగింది . ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 3,25,000/- రూపాయల ఏల్ ఒ సి ని.గురువారం పికెట్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ బాధిత దంపతులకు అందజేసి వారు త్వరగా కోలుకుని ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు.పేద ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధమ ప్రాధాన్యం ఇస్తుందని, చికిత్స నిమిత్తం ఏ అవసరం వచ్చినా నిమ్స్ వైద్యులతో మాట్లాడుతానని బాధిత దంపతులతో ఎమ్మెల్యే అన్నారు.ఏల్ ఒ సి ని అందజేసిన సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ యాదవ్, మురళీ ముదిరాజ్, నాగరాజు, మురళీ ఉన్నారు

# ప్రమాదవశాత్తు భవనం పైనుంచి కాలు జారిపడి మేస్త్రి మృతి

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** భవన నిర్మాణంలో పనిచేస్తున్న ఓ మేస్త్రి ప్రమాదవశాత్తు కాలు జారీ కిందపడి మృతి చెందిన సంఘటన గురువారం శంకర్ పల్లి పట్టణంలో చోటుచేసుకుంది. శంకర్ పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన అనరులోహక్ (31) ఏడు నెలల క్రితం బతుకుదెరువు నిమిత్తం తన అన్న తో కలిసి శంకర్ పల్లి కి వచ్చాడు. అప్పటినుంచి మేస్త్రి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం పట్టణంలోని శాంటమ్ హెూమ్స్ లో సీలింగ్ పనులు చేస్తుండగా.. ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. చికిత్స కోసం మొదట శంకర్ పల్లి లోని లలిత హాస్పిటల్ కి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం పఠాన్ చెరువు కు తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. భవన నిర్మాణంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా తన సోదరుడి మృతి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# మధవారంకృష్ణ రావు ఇకనైనా బోయిని చెరువు పై ధ్రుష్టి పెట్టండి కన్నెప్రకాష్

**వస్తావా తెలంగాణ బోయినిపల్లి/19**
గతం ఘనం అన్నట్లు తయారైంది హైదరాబాద్ చెరువుల పరిస్థితి అందిన కాడికి దోచుకుంటున్నారు కబ్జాకోర్లు కూకట్పల్లి నియోజక వర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి హస్మత్ పెట్ చెరువు కబ్జా కోర్లకు బంది మారిందని స్థానికులు బీజేవైఎం నేత కన్నె ప్రకాష్ ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులు కబ్జా... పార్కులు కబ్జా... అడుగు జాగా ఖాళీ కనిపిస్తే హైదరాబాదులో ఏదైనా కబ్జానే హస్మత్ పెట్ చెరువు ఇదే పరిస్థితి . కొన్ని దశాబ్దాల కిందట భారీ చెరువు. అప్పట్లో చేపల వేట కూడా సాగేది, త్రాగేందుకు మంచినీటి చెరువుగా ఉపయోగపడేది చుట్టుపక్కల కాలనీలకు , వ్యవసాయ భూములకు,మంచినీటి వనారులుగా ఉపయోగపడేది నగరంలో చాలా చెరువుల్లాగా హస్మత్ పెట్ చెరువుకు అక్రమార్కుల కన్ను పడింది. దీనికి కారణం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు, ప్రభుత్వ అధికారులేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# కుషాయిగూడ డివిజన్ ఏర్పాటు కాకుండా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కుట్రలు.

**- డివిజన్లో నిర్మాణాల దగ్గర వసూల్ రాణి గా అవతారం ఎత్తిన కార్పొరేటర్**

**- కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి**




**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడ డివిజన్ ఏర్పాటు కాకుండా చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కుట్రలు ,కుతంత్రాలు చేసిందని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఆరోపించారు.80 గజాల ఇల్లు కట్టుకున్నా లక్షల రూపాయలు దండుకోవడానికి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి వసూల్ రాణి అవతారం ఎత్తిందని ఆరోపించారు జిహెచ్ఎంసి 16వ డివిజన్ ను కుషాయిగూడ డివిజన్ గా ఏర్పాటు దాదాపు ఖరారైయిందన్న విషయం తెలిసి కుషాయిగూడ కాలనీల ప్రజలు గురువారం కుషాయిగూడ బస్టాండ్ ప్రాంగణంలో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.జిహెచ్ఎంసి డివిజన్ ల పునర్విభజన ప్రకటన వెలువడిన రోజు నుంచి కుషాయిగూడ కాలనీల కుటుంబాలు చేసిన ఆందోళనతో డివిజన్ ఏర్పాటు దాదాపు ఖరారైన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ లో దోచుకుంటున్నది చాలదన్నట్టుగా కుషాయిగూడ డివిజన్ ఏర్పాటు కాకుండా చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కుట్రలు కుతంత్రాలు చేశారని ఆరోపించారు.డివిజన్ పరిధిలోని కాలనీలలో 80 గజాల స్థలంలో ఇల్లు కట్టుకుంటున్న వదలడం లేదని గుడిలో అర్చకత్వం నిర్వహించే పురోహితులను సైతం వదలకుండా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి లక్షల రూపాయలు కప్పం రూపంలో వసూలు చేశారని సోమశేఖర్ రెడ్డి అన్నారు.లక్ష్మీనరసింహ కాలనీలో ఇల్లు కట్టుకుంటున్న పేద యాదవ కుటుంబం నుంచి కూడా దాదాపు రూ. 75 వేలు వసూలు చేశారన్నారు.వేలాది మంది పేద మధ్యతరగతి వ్యాపారాలు నిర్వహించుకునే కుటుంబాలకు అన్నం పెట్టి అక్కున చేర్చుకున్న కుషాయిగూడ ప్రాంతం చరిత్రను పదేళ్లుగా రాజకీయం చేస్తూ కార్పొరేటర్ శ్రీదేవి కోట్లాది రూపాయలు దోచుకు తిన్నారని ఆరోపించారు. ఇకనైనా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కుట్రలు, కుతంత్రాలు చేయడం మానేయకపోతే రేపటి నుంచి కుషాయిగూడ కాలనీలలో చాయిపే చర్చ కార్యక్రమంతో ముందుకు సాగుతూ ఆమె అవినీతి బండారాన్ని సాక్షాధారాలతో బయటపెడతామన్నారు.చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి మాట్లాడుతూ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఓవైపు కుషాయిగూడ డివిజన్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మరోవైపు జనాలను తప్పుదోవ పట్టించేలా కల్లబొల్లి మాటలతో దిగజారుడు ప్రకటనలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం దుర్మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, టిఆర్పి నాయకులు పనగట్ల చక్రపాణి గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, చల్లా ప్రభాకర్, యావపురం విశ్వనాథం, తాళ్ల ఆనంద్ గౌడ్, వెంకటేశ్వర్లు, పంజాల శ్రీనివాస్ గౌడ్ పాండాల శివకుమార్ గౌడ్, చల్లా వెంకటేష్, పిట్టల రాజు, జనార్ధన్, మణికిరణ్, కుషాయిగూడ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాగార్జున నగర్ అధ్యక్షులు యావపురం రవి, సారా అనిల్ ముదిరాజ్, వైష్ణవి ఎన్ క్లేవ్ అధ్యక్షులు గంప కృష్ణ, సాయి నగర్ అధ్యక్షులు సారా వినోద్ ముదిరాజ్,వాసుదేవ్, ఎస్ ఏ. రహీం, సురేష్ గుప్తా, రాంజీ, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపి కార్యాలయం నికి జవహర్ నాగర్ బీజేపీ నాయకులు




**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా జవహర్ నాగర్ బీజేపీ నాయకులు బిజెపిరాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రన్న మరియు ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గంధమల్ల ఆనంద్ గౌడన్న పిలుపుమేరకు పార్టీ ఆఫీసు ముట్టడికి ఎవరు వచ్చినా సమరానికి సై అంటూ జవహర్ నాగర్ బిజెపి నాయకులు రాష్ట్ర బీజేపీ కార్యాలయానికి చేరుకొన్నారు. 70 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ అవినీతిపై సుప్రీంకోర్టు తీర్పు పారనేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడాన్ని తప్పుబడుతూ సెంట్రల్ గవర్నమెంట్ అయినా మా పార్టీ కార్యాలయాలను దేశవ్యాప్తంగా ముట్టడికి పిలుపునిచ్చిన కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పిడానికి బిజెపి నాయకులు ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, వివిధ మోర్చాల రాష్ట్ర నాయకులు, జిల్లానాయకులు పాల్గొన్నారు.

# కార్మిక ప్రాణాలతో చెలగాటం.. ఎమ్మెస్ అగర్వాల్ కంపెనీకి ప్రాణాల కంటే లాభాలే ముఖ్యమా

- కార్మికులకు న్యాయం జరిగే వరకు యాజమాన్యాన్ని వదిలిపెట్టం

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య








**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిది నవీన్ :** మనోహరాబాద్ మండల పరిధిలోని రంగయపల్లి గ్రామంలో గల ఏం ఎస్ అగర్వాల్ ఫౌండ్రీస్ పరిశ్రమ యాజమాన్యం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందని, కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఏంఎస్ అగర్వాల్ కంపెనీ యాజమాన్యాన్ని శిక్షించే వరకు ఉద్యమం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య హేచ్చరించారు.గురువారం రోజున సీఐటీయూ రాష్ట్ర ప్రతినిధి బృందం పరిశ్రమను సందర్శించి గేటు బయట కార్మికులతో మాట్లాడింది. పరిశ్రమ గెట్ ముందు ధర్నా నిర్వహించి యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో ప్రమాద స్థలాన్ని సందర్శించడానికి యాజమాన్యం నిరకరించడం అనేక అనుమానాలకు తవిస్తుందని అన్నారు.ప్రమాదం జరగడంలో యాజమాన్యం పొరపాట్లు కప్పిపుచ్చుకుంటున్నారని అన్నారు. అన్ని సక్రమంగా ఉంటే ప్రమాద స్థలాన్ని ఎందుకు సందర్శించనియడం లేదని అన్నారు.యాజమాన్యం చాలా దుర్మార్గంగా వ్యవహారిస్తుందని అన్నారు. ప్రమాదంలో ఇద్దరు కార్మికులు చనిపోతే యాజమాన్యం స్పందించిన తీరు అన్యాయంగా ఉందని అన్నారు. ప్రమాదం జరిగి కార్మికులు చనిపోయిన ఏమాత్రం సంబంధం లేనట్లు పరిశ్రమలో ఉత్పత్తి యాదేచ్ఛగా చెస్తుందని, కార్మికుల ప్రాణాల కంటే లాభాలే ముఖ్యమా అని ప్రశించారు.ప్రమాద వివరాలు చెప్పడానికి యాజమాన్యానికి ఎందుకు అంత భయమని అన్నారు.జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ అధికారులు యాజమాన్యం కోసం పని చేస్తున్నారా లేక కార్మికుల సంక్షేమనికి ఉన్నారా అని అన్నారు. ప్రమాదం జరిగి కార్మికులు చనిపోతే కార్మిక శాఖ మంత్రి ఎందుకు స్పందించలేదని అన్నారు. కనీస వేతనం అమలు చేయకుండా కార్కికులతో యాజమాన్యం వెట్టిచాకిరీచేయిస్తుందని అన్నారు. ప్రమాదంలో ఎంత మందికి గాయాలు అయ్యయ్యో ప్రకటించాలని డిమాండ్ చేశారు.బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, రాష్ట్రల నుండి సుమారు 1500 మంది వలస కార్మికులు పరిశ్రమలలో పనిచేస్తున్నారని అన్నారు. కంపెనీ యాజమాన్యం కార్మికులను కనీసం మనుషులుగా కూడా చూడడం లేదని అన్నారు.కంపెనీలో మనుషులు చనిపోతుంటే యాజమాన్యం వ్యవహరించిన తీరు చాలా అన్యాయంగా ఉందని అన్నారు.చట్టాలను అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకునే హక్కు యాజమాన్యానికి ఎక్కడిదని అన్నారు. అగర్వాల్ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు న్యాయం జరిగే వరకు సీఐటీయూ పోరాడుతుందని అన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యం అడివయ్య, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ రావు, జిల్లా అధ్యక్షులు బాలమణి కార్యదర్శి ఏ మల్లేశం, ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి, కోశాధికారి నర్సమ్మ, సహాయ కార్యదర్శులు సంతోష్, అసిఫ్, యూ ఈ ఈ సి రాష్ట్ర ఆర్గనైసింగ్ కార్యదర్శి గుడాల రవీంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పల్లె పోరు ఏ పార్టీకి ఎన్ని సర్పంచ్ స్థానాలు వచ్చాయంటే




**మహబూబ్‌నగర్ :** తెలంగాణలో పల్లెపోరు ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియకు బుధవారంతో తెరపడింది. శాసనసభ ఎన్నికల ఊపును కొనసాగిస్తూ.. అధికార కాంగ్రెస్ పార్టీ పల్లెల్లోనూ ఘనవిజయాన్ని సాధించి జయకేతనం ఎగురవేసింది. మూడు విడతల ఫలితాలను పరిశీలిస్తే.. కాంగ్రెస్ పార్టీ సుమారు 56 శాతం స్థానాలను కైవసం చేసుకుని తన తిరుగులేని ఆధిక్యాన్ని చాటుకుంది. తొలి, రెండో దశ ఎన్నికల్లో సత్తా చాటిన హస్తం పార్టీ.. మూడో విడతలోనూ అదే జోరును ప్రదర్శించింది. మూడో విడతలో 4,159 స్థానాలకు గాను 2,286 చోట్ల కాంగ్రెస్ మద్దతుదారులు విజయం సాధించారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ 1,142 స్థానాలతో సరిపెట్టుకోగా.. బీజేపీ 242 స్థానాల్లో, సీపీఐ 24, సీపీఎం 7, ఇతరులు 479 స్థానాల్లో గెలుపొందారు.రాష్ట్రంలోని మొత్తం 31 జిల్లాల్లో ఎన్నికలు జరగగా.. ఒక్క సిద్దిపేట జిల్లా మినహా మిగిలిన 30 జిల్లాల్లోనూ కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు గాను.. తుది లెక్కల ప్రకారం కాంగ్రెస్ 7,010 స్థానాల్లో గెలిచి అగ్రస్థానంలో నిలిచింది. బీఆర్ఎస్ మద్దతుదారులు మొత్తం 3,502 స్థానాలను గెలుచుకోగా, బీజేపీ 688 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్ వంటి కీలక జిల్లాల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ దిశగా దూసుకెళ్లింది. స్థానిక నాయకత్వం, ప్రభుత్వ పథకాల ప్రభావం ఈ ఫలితాల్లో స్పష్టంగా కనిపించింది.ఎన్నికల ప్రక్రియలో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. మూడో విడతలో అత్యధికంగా 85.77 శాతం పోలింగ్ నమోదైంది. మూడు విడతలు కలిపి రాష్ట్ర సగటు పోలింగ్ 85.30 శాతంగా నమోదైంది. జిల్లాల వారీగా చూస్తే.. యాదాద్రి భువనగిరి జిల్లా 92.56 శాతంతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవగా.. నిజామాబాద్ జిల్లా 76.45 శాతంతో అత్యల్ప పోలింగ్‌ను నమోదు చేసింది. మహిళా ఓటర్లు ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించారు. మూడో విడతలో ఓటు వేసిన 43.37 లక్షల మందిలో మహిళల సంఖ్య 22.15 లక్షలుగా ఉంది.ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని, సీఎస్ రామక ృషా?రావు, డీజీపీ శివధర్ రెడ్డిలు వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించారు. కొన్ని చెదురుమదురు సంఘటనలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రభుత్వం తొలుత ఈ నెల 20న నిర్వహించాలని భావించినప్పటికీ.. ముహూర్తాల కారణంతో దానిని ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 25న ప్రారంభమైన ఈ సుదీరె ప్రజాస్వామ్య ప్రక్రియ విజయవంతంగా ముగియడంతో పల్లెల్లో కొత్త పాలన ఆరంభం కానుంది.

# తూప్రాన్ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులుగా :గొల్లపల్లి సంతోష్ రెడ్డి ఎన్నిక





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు గా ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో టోల్ ప్లాజా వద్ద గల ఐబి అతిధి గృహం లో నిర్వహించిన సమావేశం లో తూప్రాన్ మండల సర్పంచ్ ల ఫోరమ్ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లో సర్పంచ్ లు కీలక పాత్ర పోషించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల అభిమానమే మెజారిటీ సిట్ల గెలుపు అని అన్నారు. ఉపాధ్యక్షులు గా కిష్టాపూర్ సర్పంచ్ చుక్క హిమబిందు, ప్రధాన కార్యదర్శిగా సబ్బాని వెంకటేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, మరియు కార్యవర్గ సభ్యులుగా ఆయా సర్పంచ్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో మండలం పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,నాచారం టెంపుల్ చైర్మన్ పల్లెర్ల రవి, నాగరాజు, మామిళ్ల కృష్ణ,నందల శ్రీనివాస్, కుడిపేక నారాయణ గుప్తా, జిన్నా భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో చలిపులి పంజా 8 జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉషో?గ్రతలు




రాష్ట్రవ్యాప్తంగా చలిగాలుల తీవ్రత విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ అసాధారణ వాతావరణ పరిస్థితుల కారణంగా అనేక జిల్లాల్లో కనిష‘ ఉషో?గ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. ముఖ్యంగా తెల్లవారుజామున, సాయంత్రం వేళల్లో దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులు, సాధారణ ప్రజానీకం తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. పొగమంచు కారణంగా రోడ్డుపై ద ృశ్యత తగ్గిపోయి ప్రయాణాలు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ అప్రమత్తమై పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.వాతావరణ శాఖ మంగళవారం వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో చలి తీవ్రత మరో రెండ్రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. ఈ సమయంలో కనిష‘ ఉషో?గ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీల నుంచి 4 డిగ్రీల వరకు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడం శ్రేయస్కరం. రాష్ట్రంలోని మొత్తం 8 జిల్లాల్లో కనిష‘ ఉషో?గ్రతలు 10 డిగ్రీల లోపు నమోదయ్యాయి. అంతేకాకుండా, 25 జిల్లాల్లో 14 డిగ్రీల లోపు కనిష‘ ఉషో?గ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలోని కోహీర్‌లో అత్యల్పంగా 7.4 డిగ్రీల కనిష‘ ఉషో?గ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ గణాంకాలు రాష్ట్రంలో చలి తీవ్రత ఏ స్థాయిలో ఉందో స్పష్టం చేస్తున్నాయి. వ ృద్ధులు, చిన్నారులు, దీరెకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ చలిగాలుల నుండి తమను తాము కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.చలికాలంలో తీసుకోవాల్సిన అత్యవసర జాగ్రత్తలుఈ తీవ్రమైన చలిగాలుల ప్రభావం నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలు కొన్ని కీలక జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలి.శరీర ఉషో?గ్రత పడిపోకుండా ఉండేందుకు ఉన్ని దుస్తులు, స్వెట్టర్లు, శాలువాలు, మంకీ క్యాప్‌లు, చేతి తొడుగులు, సాక్స్‌లు వంటి వెచ్చని దుస్తులను ధరించాలి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లినప్పుడు వీటిని విధిగా వాడాలి.చలికాలంలో దాహం తక్కువగా ఉన్నప్పటికీ, శరీరం డీహైడ్రేషన్‌కు గురి కాకుండా ఉండేందుకు తరచుగా గోరువెచ్చని నీరు లేదా వేడి పానీయాలు తీసుకోవడం చాలా అవసరం.శరీరంలో వేడిని ఉత్పత్తి చేసే, రోగనిరోధక శక్తిని పెంచే పౌష్టికాహారం తీసుకోవాలి. వేడి వేడి ఆహారం, తాజా పండ్లు, కూరగాయలు, నట్స్ తీసుకోవడం మంచిది.ఇళ్లను వెచ్చగా ఉంచుకోవడానికి కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి. గదిని వెచ్చగా ఉంచేందుకు హీటర్లను ఉపయోగిస్తే, సరైన వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ బొగ్గు లేదా నిప్పును గది లోపల మండించడం సురక్షితం కాదు.

పొగమంచు దట్టంగా ఉన్న సమయంలో ప్రయాణాలు చేయకపోవడం ఉత్తమం. ఒకవేళ చేయాల్సి వస్తే, వాహనాల హెడ్‌లైట్లు, ఫాగ్‌లైట్లు ఆన్ చేసి, అత్యంత నెమ్మదిగా నడపాలి. పగటిపూట చలి తగ్గిన తర్వాతే పనులు ప్రారంభించడం మంచిది.వ ృద్ధులు, చిన్నపిల్లలు హైపోథర్మియా (శరీర ఉషో?గ్రత అతిగా పడిపోవడం)కు త్వరగా గురవుతారు కాబట్టి, వారిని నిరంతరం వెచ్చగా ఉంచడం, వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడం చాలా ముఖ్యం.

# తెలంగాణలో ఆ ఉద్యోగులకు శుభవార్త 34 శాతం స్పెషల్ ఇన్సెంటివ్ ప్రకటన వారికి ఖాతాల్లో జమ

**సింగరేణి** సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి తన నికర లాభాల నుండి 34 శాతం ప్రత్యేక ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. ఈ ప్రయోజనం ప్రస్తుత ఉద్యోగులకే కాకుండా.. 2025 ఏప్రిల్ 1 నుండి ఆగస్టు 31 మధ్య రిటైర్ అయిన లేదా రాజీనామా చేసిన మాజీ ఉద్యోగులకు కూడా వర్తిస్తుంది. అర్హులైన మాజీ ఉద్యోగుల ఖాతాల్లోకి ఇప్పటికే నగదు జమ చేశారు. అయితే.. కంపెనీ క్వార్టర్లు ఖాళీ చేయని వారికి ఈ చెల్లింపులు తాత్కాలికంగా నిలిపివేస్తారు. అలాగే.. ఏవైనా బకాయిలు ఉంటే ఇన్సెంటివ్ నుండి మినహాయించుకుని మిగిలిన మొత్తాన్ని అందిస్తారు.%తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ( తన ఉద్యోగులకు, మాజీ ఉద్యోగులకు తీపి కబురు అందించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను సంస్థ ఆర్జించిన నికర లాభాల నుండి దాదాపు 34 శాతం ప్రత్యేక ప్రోత్సాహకాన్ని పంపిణీ చేయాలని యాజమాన్యం నిర?యించింది. ఈ మేరకు ఇప్పటికే అంటే సెప్టెంబర్ 1, 2025 వరకు విధుల్లో ఉన్న వారికి చెల్లింపులు పూర్తి కాగా.. తాజాగా పదవీ విరమణ పొందిన మాజీ ఉద్యోగులకు కూడా ఈ ప్రయోజనాన్ని చేకూరుస్తోంది.లాభాల వాటా ఎవరికి అందుతుంది..?ఈ ప్రత్యేక ప్రోత్సాహకం కేవలం ప్రస్తుతం పనిచేస్తున్న వారికే కాకుండా.. నిర్దేశిత కాలపరిమితిలో




సంస్థకు సేవలందించి ఉద్యోగం వదిలి వెళ్లిన వారికి కూడా వర్తిస్తుంది. 2025 ఏప్రిల్ 1 నుండి ఆగస్టు 31 మధ్య కాలంలో పదవీ విరమణ చేసిన వారు లేదా రాజీనామా చేసిన మాజీ ఉద్యోగులందరూ ఈ 34 శాతం ఇన్సెంటివ్‌కు అర్హులు.2025 సెప్టెంబర్ 1 నాటికి కంపెనీ రోల్స్‌లో ఉన్న ఉద్యోగులకు ఇప్పటికే ఈ నగదు జమ చేయగా... మాజీ ఉద్యోగులందరి ఖాతాల్లో నేడు (2025 డిసెంబర్ 18వ తేదీన)ఈ నగదును నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు అధికారులు తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఈ నిధుల బదిలీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తోంది. బ్యాంక్ ఖాతా వివరాలు అందుబాటులో ఉన్న మాజీ ఉద్యోగులకు ఆన్‌లైన్ రెమిటెన్స్ ద్వారా నగదు జమ చేస్తున్నారు. ఒకవేళ ఖాతా వివరాలు లేని పక్షంలో.. వారికి సంబంధిత ఏరియా కార్యాలయాల ద్వారా అకౌంట్ పే చెక్కులను అందజేస్తారు.ఉద్యోగికి సంస్థ నుండి ఏవైనా బకాయిలు ఉంటే.. ఈ ఇన్సెంటివ్ మొత్తం నుండి వాటిని మినహాయించుకుంటారు. ముఖ్యంగా కాంట్రిబ్యూషన్ బకాయిలు ఉంటే వాటిని కచ్చితంగా రికవరీ చేస్తారు. కంపెనీ క్వార్టర్లను ఇంకా ఖాళీ చేయని మాజీ ఉద్యోగులకు ఒక ముఖ్య గమనిక. అటువంటి వారికి ఇన్సెంటివ్ చెల్లింపును యాజమాన్యం తాత్కాలికంగా నిలిపివేసింది. వారు క్వార్టర్ ఖాళీ చేసినట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించిన తర్వాతే నగదు విడుదల అవుతుంది. దేశవ్యాప్తంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేయడంలో ఈ సంస్థ అగ్రగామిగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఇన్సెంటివ్ శాతం పెరగడం కార్మిక వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# యాదాద్రి నరసన్నకు సిరిసిల్ల నేతన్న అపురూప కానుక అగ్గిపెట్టలో పట్టే బంగారు చీర బహూకరణ

**యాదాద్రి :** తెలంగాణ చేనేత కళాకారుడు నల్ల విజయ్ కుమార్.. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి కోసం రెండు గ్రాముల బంగారంతో అగ్గిపెట్టెలో ఇమిడేలా ప్రత్యేక పట్టుచీరను రూపొందించారు. తన తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ.. గాలికి ఎగిరేంత తేలికైన వస్త్రాలను నేయడంలో సిద్ధహస్తుడైన విజయ్ కుమార్, చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావడానికి ఇలాంటి వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు.%తెలంగాణ చేనేత కళాకారులు తమ అసాధారణ ప్రతిభతో విశ్వఖ్యాతిని సొంతం చేసుకున్నారు. అగ్గిపెట్టెలో ఇమిడే పట్టుచీరలను నేయడంలో మన కళాకారుల నైపుణ్యం సాటిలేనిది. ఈ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ కుమార్.. తన తండ్రి పరంపరను కొనసాగిస్తూ తాజాగా మరో అదుతేాన్ని ఆవిష్కరించారు. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి కోసం ప్రత్యేకంగా రూపొందించిన బంగారు పట్టుచీరను ఆలయ అధికారులకు అందజేసి తన భక్తిని చాటుకున్నారు.ఈ అదుతే కళాఖండాన్ని స ృష్టించేందుకు విజయ్ కుమార్ రెండు గ్రాముల బంగారాన్ని వినియోగించారు. 5.30 మీటర్ల పొడవు, 48 ఇంచుల వెడల్పు ఉన్న ఈ చీరను కేవలం వారం రోజుల వ్యవధిలోనే అగ్గిపెట్టెలో



ఇమిడేలా అత్యంత సూక్ష్మంగా రూపొందించడం విశేషం. బుధవారం యాదాద్రిని దర్శించుకున్న ఆయన.. ఆలయ ఏఈవో రఘు, ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులకు ఈ అపురూప కానుకను సమర్పించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజయ్ కుమార్ తన తండ్రి నుంచి నేర్చుకున్న మెలకువలతో ఎన్నో అదుతేాలను స ృష్టించారు. గాలికి ఎగిరేంత తేలికగా ఉండే వస్త్రాలను తయారు చేయడంలో ఆయన సిద్ధహస్తుడు. కేవలం అగ్గిపెట్టెలోనే కాకుండా, ఉంగరం లోంచి దూరిపోయే చీరలను కూడా ఆయన గతంలో నేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో ఆయన ఇలాంటి వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటే చేనేత రంగంలో మరిన్ని అదుతేాలు చేస్తామని వెల్లడించారు.తమ కులవ ృత్తి నైపుణ్యాన్ని దైవ కార్యాలకు వినియోగించడంలో విజయ్ కుమార్ ఎప్పుడూ ముందుంటారు. గతంలోనూ ఇలాంటి అరుదైన చీరలను తిరుమల తిరుపతి దేవస్థానం, వేములవాడ రాజన్న, విజయవాడ కనకదుర్గమ్మ వంటి ప్రముఖ ఆలయాలకు కానుకగా అగ్గిపెట్టలో పట్టే వెండి, బంగారం చీరలను సమర్పించి వార్తల్లో నిలిచారు. పారిశ్రామికీకరణ పెరుగుతున్న ప్రస్తుత తరుణ ంలో తమ పూర్వీకుల హస్తకళా నైపుణ్యాన్ని కాపాడుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ చేనేత ఖ్యాతిని నల్ల విజయ్ కుమార్ చాటుతున్నారు.

# బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ కార్యకర్తల యత్నం



**హైదరాబాద్ :** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్‌ను ఈడీ కేసులతో వేధిస్తున్నారని దీనికి ఏఐసీసీ దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునివ్వడంతో తెలంగాణ రాష్ట్ర ంలో పార్టీ శ్రేణులు ఆందోళనలు చేపట్టారు.గాంధీ భవన్ వద్ద భారీగా పోలీసు బలగాల మోహరింపు : హైదరాబాద్ లోని గాంధీ భవన్ నుంచి బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులు యత్నించాయి. గాంధీ భవన్ గేట్లు పోలీసులు మూసేశారు. దీంతో గాంధీ భవన్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు అడ్డుకోవడంతో గాంధీ భవన్ గేటు ముందు కాంగ్రెస్ నేతలు బైఠాయించారు. దీంతో భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. పలువురు నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ శ్రేణుల ఆందోళనతో గాంధీ భవన్ వద్ద భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్, పార్టీ రాష్ట్రవ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్, సీనియర్ నేతలు, మహిళా నేతలు పాల్గొన్నారు.బీజేపీ కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ కార్యకర్తల యత్నం – గాంధీభవన్ వద్ద ఉద్రిక్తత రాజకీయంగా కక్ష సాధిస్తున్నారు : నేషనల్ హెరాల్డ్ కేసులో గాంధీ కుటుంబాన్ని వేధిస్తున్నారని మహేశ్‌కుమార్ వివర్శించారు. సోనియా, రాహుల్‌గాంధీపై రాజకీయంగా కక్ష సాధిస్తున్నారని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు బీజేపీ కార్యాలయానికి వెళ్తున్నామని తెలిపారు.“సోనియా గాంధీ వయస్సు చూడకుండా ఇబ్బందులు పెడుతున్నారు. ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు మోదీకి చెంపపెట్టు లాంటిది. ఇప్పటికైనా మోదీ తన తప్పు తెలుసుకుని గాంధీ కుటుంబానికి క్షమాపణ చెప్పాలి. దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. శాంతియుతంగా బీజేపీ కార్యాలయం ముందు ధర్నా చేయాలని అనుకున్నాం.”– మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ చీఫ్ప్రజలకు వాస్తవాలు తెలిచేస్తాం : ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని, నేషనల్ హెరాల్డ్ పేపర్ కేసు విషయంలో అదే జరిగిందని . కూడా అదే జరుగుతుందని రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. బీజేపీ పెడుతున్న అక్రమ కేసుల గురించి ప్రజలకు వాస్తవాలు చెప్తామని, గాంధీ కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. గాంధీ పేరుని సైతం తొలిగిస్తుందని, న్యాయం గెలవడానికి సమయం పట్టొచ్చని, కానీ చివరికి గెలిచేది న్యాయమేనని వెల్లడించారు. నేషనల్ హెరాల్డ్ పేపర్ గురించి బీజేపీకి ఏమి తెలియదని, తమ మార్గమే అహింస మార్గం, అలాగే శాంతియుతంగా నిరసన చేసి ప్రజలకు వాస్తవాలు తెలిచేస్తామని వివరించారు.బీజేపీ కార్యకర్తలు అప్రమత్తం : మరోవైపు కాంగ్రెస్ నేతల ర్యాలీతో బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ శ్రేణుల ముట్టడి యత్నంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బీజేపీ కార్యాలయానికి వెళ్లే మార్గంలో బారికేడ్లు పెట్టారు. కాంగ్రెస్ శ్రేణులు వస్తున్నాయనే సమాచారంతో బీజేపీ కార్యకర్తలు అప్రమత్తమయ్యారు. వారిని అడ్డుకునేందుకు భారీగా వచ్చాయి. బారికేడ్ల వైపు బీజేపీ కార్యకర్తలు కర్రలతో దూసుకెళ్లారు. దీంతో పలువురు నిరసనకారులను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు : కేంద్ర రాజకీయ కక్షతోనే సోనియా, రాహుల్?ను వేధిస్తున్నారని కరీంనగర్‌లో నిరసనకు దిగిన నేతలు ఆరోపించారు. నగరంలోని కోర్టు చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనకు దిగిన కార్యకర్తలను అక్కడ్నుంచి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కార్యాలయానికి ర్యాలీగా బయల్దేరిన క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశాయి. అటు బీజేపీ ఎంపీ కార్యాలయం వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.కోడిగుడ్లు విసిరిన కాంగ్రెస్ శ్రేణులు : నల్గొండలోని బీజేపీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నేతల నిరసనకు దిగారు. కాంగ్రెస్ అగ్రనేతలను కావాలనే ఈడీ వేధిస్తోందంటూ ఆరోపించారు. బీజేపీ కార్యాలయం వద్ద కోడిగుడ్లు విసిరిన కాంగ్రెస్ శ్రేణులు బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత ఆధ్వర్యం లో నిరసన చేపట్టారు.కాంగ్రెస్ శ్రేణులపై బీజేపీ కార్యకర్తలు దాడి! : నిజామాబాద్?లోనూ ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. అరెస్టైన కాంగ్రెస్ శ్రేణులపై బీజేపీ కార్యకర్తలు దాడికి యత్నించారు. ప్రతీకార రాజకీయాల కోసం దర్యాప్తు సంస్థలను కేంద్రం వాడుకుంటోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.

# పంచాయితీ ఎన్నికల్లో ట్రాన్స్‌జెండర్ ఘన విజయం

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 18:** ట్రాన్స్ జెండర్ అంటే.. గృహప్రవేశాలు, శుభకార్యాలలో, రోడ్లపై వాహనాలు ఆపి డబ్బులు వసూలు చేస్తారని అంతా భావిస్తారు. కానీ, తాము ప్రజా సేవలోనూ ముందుంటామని నిరూపిస్తున్నారు ఈ ట్రాన్స్‌జెండర్. అవును.. ఈ మేరకు ఎన్నికల్లో నిలవడమే కాకుండా.. జయకేతనం ఎగురవేశారు. మరి ఈ ఘటన ఎక్కడ జరిగింది.. ఎవరు విజయం సాధించారు.. పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండలంలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా చారకొండ గ్రామపంచాయతీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో 11వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసిన ట్రాన్స్ జెండర్ నందిని ఎన్నికయ్యారు. ఈ పంచాయతీలో 12 వార్డులకు గాను 11వ వార్డుకు ఎస్సీ జర్నరల్ కేటాయించారు. ఈ వార్డు నుంచి కాంగ్రెస్ మద్దతుతో నందిని, బీఆర్ఎస్ నుంచి పెద్దాపూర్ వెంకటయ్య, బీఎస్పీ నుంచి మల్లేష్ పోటీ పడ్డారు.ఈ వార్డులో మొత్తం 372 ఓటర్లు ఉన్నారు. బుధవారం వెల్లడైన ఫలితాలలో నందిని..




బీఆర్ఎస్ అభ్యర్థిపై 64 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆమె గెలుపుపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నందిని.. ట్రాన్స్ జెండర్ మహిళలు ఓన్లీ నూతన గృహప్ర వేశాలప్పుడు, శుభకార్యాలలో డబ్బులు వసూలు చేస్తారనే భావన ప్రజల్లో ఉంటుంది. కానీ, డబ్బులు వసూళ్లకే పరిమితం కాకుండా అన్నిట్లో మేమున్నామని చాటిచెప్పాలనే తన లక్ష్యమన్నారు. తనను ఆదర్శంగా తీసుకొని ట్రాన్స్‌జెండర్ మహి ళలు అన్నింట్లోనూ ముందుండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నా సేవలు గుర్తించి అవకాశం కల్పించిందని.. తనను గెలిపించిన గ్రామ ప్రజలకు నందిని కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన గ్రామ ప్రజలకు అన్నివేళలా అందుబా టులో ఉంటూ.. గ్రామ అభివృద్ధి కోసం తోడ్పడతానన్నారు.

# రూ.15 వేల కోట్ల విలువైన భూమి తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట

**హైదరాబాద్ :** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. రూ.15 వేల కోట్ల విలువైన భూములపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. వనస్థలిపురం దగ్గర ఉన్న 102 ఎకరాల భూమి తెలంగాణ రాష్ట్ర పరిధిలోని అటవీ శాఖదేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. దాదాపు 20 ఏళ్లుగా ఈ భూమిపై వివాదం కొనసాగుతోంది. ఈ భూమిపై హక్కులు తమవేనని నిజాం, సాలార్‌జంగ్, మీరాలం వారసులం అంటూ కొంతమంది సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారుగతంలో పిటిషన్లు వేసిన 260 మందికి హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చింది(. దీంతో తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.



సుదీర్ఘ విచారణ తర్వాత ద్విసభ్య ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది. అది పూర్తిగా అటవీ భూమి అని.. దానిపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి హక్కులు ఉన్నాయని తేల్చి చెప్పింది.ఆ భూమిపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కులు కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది తీర్పు వెలువడిన 8 వారాల్లో ఆ 102 ఎకరాలను రిజర్వ్ ఫారెస్ట్‌గా నోటిఫై చేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేసింది. నోటిఫికేషన్ కాపీని సుప్రీంకోర్టు రిజిస్ట్రీకి పంపాలని ధర్మాసనం సూచించింది. దీంతో 2 దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదం ఓ కొలిక్కి వచ్చింది.

# ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో నియోజకర్గ ప్రజలకు చెప్పాలి

**కొండాపూర్, డిసెంబర్ 18 :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో తేల్చి చెప్పాలని నియోజకవర్గ ప్రజలతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు కోరుతున్నాయి. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి రుజువులు లేదంటూ స్పీకర్ తేల్చడంతో నియోజకవర్గ ప్రజల్లో మరింత అనుమానం మొదలయింది. గురువారం చందానగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ నాయయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మినిమం వేజెస్ చైర్మన్ సామ వెంకట్‌రెడ్డితో కలిసి నవతారెడ్డి మాట్లాడారు.స్పీకర్



నిర్ణయంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కాదని బహిర్గతమయిందన్నారు. మరి ఎమ్మెల్యే ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాను అనుకుంటే ఈనెల 21వ తేదీన కేసీఆర్ అధ్యక్షతన జరిగే సీఎల్పీ ప్లీనరీ సమావేశానికి గులాబీ కండువా కప్పుకొని హాజరుకావాలన్నారు. ఒకవేళ హాజరు కాకపోతే, ప్రజలు ఆయనను పార్టీలో ఉన్నారని ఎలా నమ్ముతారని వారు ప్రశ్నించారు. గాజులరామారం సర్వే నంబర్ 307, శంషీగూడ సర్వే నంబర్ 57 లోని భూములను కాపాడుకోవడానికే ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరినట్లు ఆరోపించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ..

# మూడోసారి కస్టడీలోకి ఐబొమ్మ రవి





**హైదరాబాద్, డిసెంబర్ 18:** ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మంది రవిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. మూడోసారి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. మూడు కేసుల్లో 12 రోజుల పాటు కస్టడీకి నాంపల్లి కోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఒక్కో కేసులో నాలుగు రోజుల పాటు కస్టడీకి ఇచ్చింది న్యాయస్థానం. కోర్టు అనుమతి మేరకు ఈరోజు (గురువారం) చంచల్‌గూడా జైలు నుంచి ఐబొమ్మ రవిని సైబర్ క్రైమ్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు.ఈ కేసుకు సంబంధించి రవిని సైబర్ క్రైమ్ పోలీసులు ఇప్పటికే ఎనిమిది రోజుల పాటు రెండు సార్లు కస్టడీలో తీసుకుని విచారించారు. రవిపై మొత్తం ఐదు కేసులు నమోదు చేశారు. పైరసీ లింకులు, బెట్టింగ్ యాప్స్ నుంచి పొందిన డబ్బులు, ఆర్థిక లావాదేవీలపై పోలీసులు ప్రశ్నిస్తున్నారు. కాగా.. రెండు సంవత్సరాల క్రితం పట్టుకోండి చూద్దాం అంటూ ఏకంగా పోలీసులకే సవాల్ విసిరాడు ఐ బొమ్మ రవి. దీంతో ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు ఎట్టకేలకు రవిని అరెస్ట్ చేసి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.రవితోనే ఐబొమ్మ, బప్పం వెబ్ సైట్లను బ్లాక్ చేయించారు. ఈకేసులకు సంబంధించి రవిని మరింతగా విచారించాలని పోలీసులు నాంపల్లి కోర్టును ఆశ్రయించగా... అందుకు న్యాయస్థానం అంగీకరించింది. రవిని మరోసారి పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మూడు కేసుల్లో 12 రోజుల పాటు ఐబొమ్మ రవిని సైబర్ క్రైమ్ పోలీసులు విచారించనున్నారు.

# నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపు పోలీసులు అలర్ట్



**హైదరాబాద్, డిసెంబరు18 :** హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు గుర్తుతెలియని వ్యక్తి పంపిన బాంబు బెదిరింపు మెయిల్ తీవ్ర కలకలం రేపింది. (గురువారం) మధ్యాహ్నం 2 గంటలకు కోర్టు పేలిపోతుందని మెయిల్‌లో పేర్కొనడంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, భద్రతా సిబ్బంది అలర్ట్ అయ్యి కోర్టు ప్రాంగణానికి చేరుకున్నారు. పరిస్థితి తీవ్రతను ద ృష్టిలో పెట్టుకుని బాంబ్ స్క్వాడ్‌ను హుటాహుటిన అక్కడికి పంపించారు.న్యాయస్థానం చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు ప్రారంభించారు. భద్రతా చర్యల్లో భాగంగా కోర్టు పరిసరాల్లో ఉన్న న్యాయవాదులు, సిబ్బంది, ప్రజలను బయటకు తరలించారు. కోర్టు ప్రాంగణం మొత్తం ఖాళీ చేసి భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ ఘటనతో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అనుమానాస్పద వస్తువుల కోసం కోర్టులను నిశితంగా పరిశీలిస్తూ బాంబ్ స్క్వాడ్ తనిఖీలు కొనసాగిస్తోంది. పోలీసు అధికారులు మెయిల్ పంపిన వ్యక్తి వివరాలు గుర్తించేందుకు సైబర్ నిపుణులతో కలిసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, భద్రతా చర్యలు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు కూడా ఇటీవల వరుసగా బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. వీటిపై పోలీసులు ద ృష్టి సారించారు. కాల్స్, మెయిల్స్ ఎవరు పంపిస్తున్నారనే విషయంపై ఆరా తీశారు. ఇలాంటి ఘటనలు వరుసగా జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గరువుతున్నారు.

# గండిపేట చెరువులో పాడు పనికి యత్నం



మనుషుల్లో స్వార్థం పెరిగిపోయింది. ప్రాణాలు నిలుపుతున్న ప్రక ృతినే పాడు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దారుణమైన పనులకు తెగబడుతున్నారు. పట్టణాలలోని కొంతమంది చేస్తున్న పనులు చూస్తే ‘వీళ్లసలు మనుషులేనా?’ అనిపించకమానదు. పర్యావరణాన్ని నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నాట్లుగా ప్రవర్తిస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో జరిగిన ఓ సంఘటన ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది. గండిపేట వాసుల దప్పిక తీరుస్తున్న గండిపేట్ చెరువులో ఓ వ్యక్తి సెప్టిక్ ట్యాంకర్ ద్వారా మలమూత్ర వ్యర్థాలను వదిలే ప్రయత్నం చేశాడు. ఇది గమనించిన స్థానికులు వాటర్ బోర్డు అధికారులు ఫిర్యాదు చేశారు.సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే..(బుధవారం) సింగరేణి కాలనీ, సైదాబాద్‌కి చెందిన శివ అనే వ్యక్తి గండిపేట్ చెరువులో సెప్టిక్ ట్యాంకర్ ద్వారా మలమూత్ర వ్యర్థాలను వదిలే ప్రయత్నం చేశాడు. ఇది గమనించిన స్థానికులు వాటర్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై అధికారులు స్పందించారు. పోలీసులతో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లారు. ఓ సెప్టిక్ ట్యాంకర్ హిమాయత్ నగర్ గ్రామంలోని ఎఫ్టీఎల్ పాయింట్ నెంబర్ 428 వద్ద ఉన్న ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్‌లో మలమూత్ర వ్యర్థాలను పోస్తూ కనిపించింది. పోలీసులు శివను పట్టుకుని విచారించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు

# తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌పై కేఏ పాల్ ఆగ్రహం



**ఢిల్లీ, డిసెంబర్ 18:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తాజా నిర్ణయంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను తోసిపుచ్చిన స్పీకర్, ‘ఫిరాయింపు ఆధారాలు లేవు’అనడం విడ్డూ రంగా ఉందని పాల్ వ్యాఖ్యానించారు.పార్టీ ఫిరాయించిన వారిని బిఆర్ఎస్ సభ్యులుగానే కొనసా గిస్తున్నట్టు స్పీకర్ రూలింగ్ ఇవ్వడం ఆందోళన కలిగించిందని కేఏ పాల్ అన్నారు.’బిఆర్ఎస్ ఎమ్మె ల్యేలు బహిరంగంగా కాంగ్రెస్‌లో చేరి, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నా స్పీకర్ ఫిరాయింపు జరగలేదంటున్నారా? అని పాల్ ప్రశ్నించారు.’ఇది సిగ్గుచేటు! స్పీకర్‌కు చట్టం తెలుసా? సుప్రీంకోర్టు మీద గౌరవం లేదా?’ అని పాల్ ప్రశ్నించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తొలుత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది తానేనని.. ఈ అంశంపై పోరాటం కొనసాగిస్తానని పాల్ ఢిల్లీలో చెప్పారు.

# వంశీకి ఊహించని షాక్ మరో కేసు నమోదు



**విజయవాడ, డిసెంబరు18 :** వైసీపీ కీలక నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊహించని షాక్ తగిలింది. మాచవరం పోలీస్ స్టేషన్‌లో వల్లభనేని వంశీపై (గురువారం) కేసు నమోదైంది. సునీల్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో వంశీపై కేసు నమోదు చేశారు. 2024లో జులైలో తనపై వంశీ ఆయన అనుచరులు దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వంశీతో సహా మరో ఎనిమిది మందిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు.కాగా, సత్యవర్ధన్‌ను వంశీ అండ్ కో కిడ్నాప్ చేసి దాడి చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో వల్లభనేని వంశీ జైల్లో ఉండి బెయిల్‌పై బయటకు వచ్చిన విషయం తెలిసిందే. 2023లో గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగింది. అయితే ఈ దాడిలో ప్రధాన సాక్షిగా సత్యవర్ధన్ ఉన్నారు. ఈ ఘటనలో ఆయన ఇచ్చిన ఫిర్యాదే కీలకంగా మారింది. ఈ క్రమంలో సత్యవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకే వల్లభనేని వంశీతో పాటు ఆయన అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. 2024 జులైలో తనపై వంశీ అండ్ కో దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో సత్యవర్ధన్ తెలి పారు. వంశీతో పాటు మరో ఎనిమిది మందిపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

# పీపీపీ విధానంపై వైసీపీ ద్వంద వైఖరి : టీడీపీ నాయకుడు పట్టాభి ఆరోపణ



**అమరావతి :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలనుపీపీపీ ( పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్) విధానంలో కొనసాగించాలని నాడు పార్లమెంట్ కమిటీలో సంతకాలు చేసిన వైసీపీ సభ్యులు నేడు వ్యతిరేకిస్తున్నారని టీడీపీ నాయకుడు పట్టాభిరామ్ మండిపడ్డారు. గురువారం మంగళగిరి టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా పీపీపీ విధానానికి మద్దతు తెలుపుతూ కమిటీలో పలు జాతీయ పార్టీలతో పాటు వైసీపీ సభ్యులు గురుమూర్తి కూడా విషయాన్ని ఆయన స్క్రీన్‌లో ప్రదర్శించారు. పట్టాభిరామ్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ఒకమాట లేనప్పుడు మరో మాట మాట్లాడడం జగన్‌కు అలవాటుగా మారిందని దుయ్యబట్టారు.17 మెడికల్ కళాశాల నిర్మాణానికి సుమారు 8 వేల కోట్లు మంజూరు చేశారని, దురదృష్టవ శాత్తు ప్రభుత్వం కోల్పోవడంతో ఆ నిధులు కాజేయడానికి అవకాశం లేకపోవడంతో కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.పీపీపీ విధానం వల్ల పేద రోగులకు, మెడికల్ విద్యను చదువుకోవాలనే ఆశపడే పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఇప్పటికి వైసీపీ హయాంలో ప్రారంభించిన పనులు మొండి గోడలకే పరిమితమయ్యాయని ఆరోపించారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేసిన కోటి సంతకాలు దొంగ సంతకాలనేనని విమర్శించారు. వైసీపీ హయాంలో 108, 104 అంబులెన్స్‌లను పీపీపీ విధానంలో అరబిందో కంపెనీకి అప్పగించారని గుర్తు చేశారు. మెడికల్ కళాశాలలకు ప్రభుత్వ మెడికల్ కళాశాల అనే పేరుంటుందని వెల్లడించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ప్రజాదర్బార్‌లో మంత్రి కొండపల్లి



**విజయనగరం, డిసెంబర్ 18:** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. జిల్లాలోని గంట్యాడ మండలంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా దర్బార్‌లో సామాన్య ప్రజల నుంచి వస్తున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అన్నారు. అధికార యంత్రాంగం సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేయాలని తెలిపారు.ప్రజల దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్యహించటం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి 124 అర్జీలు వచ్చాయన్నారు. రెవిన్యూ, విద్యుత్, పెన్షన్లు, ఉపాధి అవకాశాల గురించిన అర్జీలు ప్రజలు సమర్పించినట్లు చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపి వాటికి పరిష్కారం చూపాలన్నారు.ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఎప్పటికప్పుడు కార్యాలయ సిబ్బంది సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# తిరుమలలో అన్నాడీఎంకే పోస్టర్ల ప్రదర్శన



**తిరుమల :** పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల లో శ్రీవారి ఆలయం ఎదుట నిబంధనలకు విరుద్ధంగా అన్నాడీఎంకే పోస్టర్ల ప్రదర్శన వివాదస్పదమవుతుంది . ఈ ఘటనపై చర్యలు తీసుకుంటామని టీటీడీ ప్రకటించింది. ఇటీవల తమిళనాడుకు చెందిన భక్తులు అన్నా డీఎంకేకు పోస్టర్లను ప్రదర్శించిన వీడియో సామాజిక మధ్యమాల్లో వైరల్ అయ్యాయి.తిరుమలలో రాజకీయ ప్రచారాలు, రాజకీయ చిహ్నాల ప్రదర్శన నిషేధం కాగా తమిళ భక్తులు నిబంధనలు విరుద్ధానికి పాల్పడ్డారని టీటీడీ అధికారులు ఖండించారు. పోస్టర్ ప్రదర్శించిన తమిళ భక్తులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# రూటీన్‌కు భిన్నంగా కలెక్టర్ల కానారేన్స్



**అమరావతి, డిసెంబర్ 18:** 5వ కలెక్టర్ల కానారేన్సులో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కొత్త విధానాన్ని అవలంభించారు. వివిధ జిల్లాల్లో కలెక్టర్లు అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను ఆయా జిల్లాల కలెక్టర్లతోనే సీఎం ప్రజెంటేషన్ ఇప్పించారు. ఆరు జిల్లాల కలెక్టర్లు ప్రదర్శించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లు ప్రదర్శించిన కొన్ని ప్రాజెక్టులు దేశానికే ఆదర్శంగా ఉన్నాయంటూ కితాబిచ్చారు. రోటీన్‌గా కాకుండా ప్రజలకు ఉపయో గపడేలా కలెక్టర్ల కానారేన్సులో చర్చ జరిగినందుకు ఆనందంగా ఉందన్నారు.జిల్లాల్లో అత్యుత్తమ విధానాల ద్వారా సేవలందిస్తున్న కలెక్టర్లను అభినందించారు. వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి ప్రజలకు ఉపయోగపడే మరిన్ని వినూత్న ఆలోచనలు, కార్యక్రమాలతో రావాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారుకలెక్టర్లు ఇచ్చిన ప్రజెంటేషన్స్ ఇవే.వివిధ అంశాలపై అల్లూరి, పార్వతీపురం మన్యం, ఏలూరు, నెల్లూరు, కడప, అనంతపురం జిల్లాల కలెక్టర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.విద్యార్థుల్లో ప్రతిభను ప్రొత్సహించేలా రూపొందించిన ప్రాజెక్ట్ నిర్మాణ్ గురించి అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వివరించారు.విద్యార్థులు పరిశుభ్రత, హైజినిక్ కండిషన్స్ పాటించేలా రూపొందించిన ముస్తాబు కార్యక్రమాన్ని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ప్రజెంట్ చేశారు.నాటుసారా తయారీదారుల జీవితాల్లో మార్పు తెస్తూ.. వారిని మైక్రో ఎంటర్ ప్రెన్యూర్లుగా తీర్చిదిద్దేలా రూపొందించిన ప్రాజెక్ట్ మార్పు కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ప్రజెంట్ చేశారు.రైతుల్లో సాధికారత, ఆర్థిక లబ్ధి, వ్యవసాయంలో ఉత్తమ విధానాల పాటించేలా రూపొందించిన ఛాంపియన్ ఫార్మర్స్ కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లా హిమాన్షు శుక్లా వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన పౌష్టికాహారాన్ని మధ్యాహ్నం భోజనంలో అందించేందుకు ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్లపై కడప కలెక్టర్ సీహెచ్ శ్రీధర్ ప్రజెంటేషన్ ఇచ్చారు.రెవెన్యూ రికార్డుల ట్యాంపర్ చేయకుండా చేపట్టిన డిజిటలైజేషన్ విధానం, ఏఐ వినియోగంపై రూపొందించిన ప్రాజెక్టును అనంతపరం జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రజెంట్ చేశారు.

# అందుకే మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాం



**నెల్లూరు, డిసెంబర్ 18:** సంఖ్యా బలం ఉండటంతో మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం పెట్టామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం నాడు మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ మేయర్‌గా డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా రూప్‌కుమార్‌కు ఎమ్మెల్యే కోటంరెడ్డి, కార్పొరేటర్లు, నేతలు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అవిశ్వాసం పెట్టిన తర్వాత స్రవంతి రాజీనామా చేశారని.. రాజీనామాను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. కౌన్సిల్ మీటింగ్‌లో కూడా సభ్యులు ఆమె రాజీనామాను ఆమోదించారన్నారు.కొత్త మేయర్ వచ్చే వరకు ఇన్‌ఛార్జి మేయర్‌గా రూప్ కుమార్ ఉంటారని... ఆయన కార్పొరేషన్‌ను అన్ని విధాలుగా అభివ ృద్ధి చేయాలని కోరారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో నూటికి నూరు శాతం గెలిచేలా పనిచేస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.చట్టప్రకారమే కొత్త మేయర్ ఎన్నిక: రూప్ కుమార్అవిశ్వాసంతో తమకు సంబంధం లేదని వైసీపీ జిల్లా నేతలు చెబితే... ఓ కమెడియన్ వచ్చి హంగామా చేశారని ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ అన్నారు. తోలుబొమ్మలాటలో కేతుగాళ్లలాగా వచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు. కిక్ ఉండాలంటూ కొందరిని లాక్కునే ప్రయత్నం చేసి, నవ్వుల పాలయ్యారన్నారు. చట్టం గురించి అవగాహన లేని కొంత మంది అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కొత్త మేయర్ ఎన్నిక చట్ట ప్రకారం జరుగుతుందని తెలిపారు. కొత్త మేయర్ వచ్చే వరకు తాత్కాలిక మేయర్ ఉంటారని ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ పేర్కొన్నారు.

# గవర్నర్‌ను కలవనున్న జగన్ పోలీసులు అలర్ట్




ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను (గురువారం) వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కలవనున్నారు. గవర్నర్‌తో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. అలాగే, మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై సేకరించిన కోటి సంతకాల ప్రతులు గవర్నర్‌కు ఇవ్వాలని జగన్ నిర?యించారు. ఈ నేపథ్యంలోనే గవర్నర్‌ను కలవనుండటంతో ఏపీ పోలీసులు అప్రమత్తమయ్యారు. గవర్నర్‌ను కలిసేందుకు భారీ ర్యాలీతో వెళ్లాలని వైసీపీ నేతలు ప్లాన్ చేసినట్లు సమాచారం.ఈ నేపథ్యంతో లోక్‌భవన్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు నిషేధాజ్ఞలు విధించారు. లోక్‌భవన్, పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. విజయవాడ నగరంలోని లోక్ భవన్, దాని పరిసర ప్రాంతాలు రాజ్యాంగ కార్యాలయం, అత్యంత భద్రత కలిగిన కీలక మౌలిక సదుపాయాల ప్రాంతం, ప్రజాశాంతి, భద్రత, ట్రాఫిక్ నిర్వాహణ ద ృష్ట్యా ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు, నియంత్రణలు అమల్లో ఉంటాయని పోలీసులు తెలిపారు.అలాగే, (గురువారం) లోక్‌భవన్ పరిసరాల్లో, ఎంజీ రోడ్డుపై, సివిల్ కోర్ట్స్, స్టేట్ గెస్ట్‌హౌస్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏ విధమైన ప్రజా ర్యాలీలు, పాదయాత్రలు, ప్రదర్శనలు లేదా సమావేశాలు నిర్వహించడానికి అనుమతి లేదని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా కేవలం పోలీస్ శాఖ నుంచి ముందస్తుగా అనుమతి పొందిన పరిమిత సంఖ్యలో ప్రతినిధులు మాత్రమే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించి, అనంతరం లోక్ భవన్‌లో వినతి పత్రం సమర్పించేందుకు అనుమతి ఇచ్చామని.. ఇతరులు ఎవరూ రాకూడదని పోలీసులు స్పష్టం చేశారు.నిబంధనలివే. లోక్‌భవన్ పరిసరాలు, ఎంజీ రోడ్డుపై గుమికూడొద్దు.ర్యాలీలు, పాదయాత్రలు, వాహనాల ఊరేగింపులు నిర్వహించొద్దు.డీజేలు, లౌడ్ స్పీకర్లు, డ్రోన్లు వంటివి ఉపయోగించరాదు.ఈ సూచనలు , పోలీస్ యాక్ట్, ఇతర సంబంధిత చట్టాల ప్రకారం అమల్లో ఉన్నాయని తెలిపారు.ఏపీవ్యాప్తంగా ప్రజలందరూ ఈ సూచ నలను గౌరవించి సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# జోగి రమేష్ బ్రదర్స్‌కు దక్కని ఊరట



**అమరావతి, డిసెంబర్ 18:** నకిలీ మద్యం కేసులో జోగి బ్రదర్స్‌కు ఊరట లభించలేదు. అద్దేపల్లి బ్రదర్స్, జోగి బ్రదర్స్ బెయిల్ పిటిషన్లను ఎక్సైజ్ కోర్టు గురువారం డిస్మిస్ చేసింది. ఈ కేసులో ఏడుగురు నిందితులు.. బాదల్ దాస్ ప్రదీప్ దాస్ కళ్యాణ్, రవి , శ్రీనివాస్ తిరుమలశెట్టి, శ్రీనివాస్ రెడ్డి సతీష్ లకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి శ్రీరాములు, అద్దేపల్లి జనార్దన్ రావుతోపాటు ఆయన సోదరుడు అద్దేపల్లి జగన్మోహన్ రావు తోపాటు ఈ కేసులో ప్రమేయం ఉన్న నిందితులు నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. బెయిల్ కోసం వీరు ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్లపై ఈ రోజు విచారణ జరిపిన కోర్టు ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ఈ నలుగురికి తప్పించి.. మిగిలిన ఏడుగురికి బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. జగన్ ప్రభుత్వ హయాంలో ఈ నకిలీ మద్యం కేసులో అద్దేపల్లి బ్రదర్స్‌కు జోగి బ్రదర్స్ అండగా ఉండి ప్రోత్సహించినట్లు కోర్టుకు ఆధారాలను ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇప్పటికే అందజేశారు.ఈ నేపథ్యంలో ఎక్సైజ్ కోర్టు ఈ నలుగురి బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నలుగురికి ఈ రోజుతో రిమాండ్ ముగియనుంది. దాంతో వర్చువల్‌గా న్యాయమూర్తి ముందు పోలీసులు వీరిని హాజరుపరిచారు. డిసెంబర్ 31వ తేదీ వరకు వారి రిమాండ్‌ను పొడిగిస్తూ.. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు.అయితే తమను నెల్లూరు కోర్టు నుంచి విజయవాడ కోర్టుకు మార్చాలంటూ వీరు కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మధ్యాహ్నం విచారిస్తామని ఎక్సైజ్ కోర్టు స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపి కోర్టు తన నిర్ణయాన్ని వెలువరించే అవకాశం ఉంది.

# ఆ రెండు కార్యాలయాలను అక్కడే ఉంటాయి, తరలించం ఏపీ హైకోర్టుకు చెప్పిన ప్రభుత్వం




**అమరావతి:** ఏపీ ప్రభుత్వం లోకాయుక్త, ఏపీ మానవ హక్కుల సంఘం (హెచ్ఆర్‌సీ) కార్యాలయాలను కర్నూలులోనే కొనసాగించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం తరఫున స్పెషల్ లాయర్ (ఎస్‌జీపీ) ఎస్ ప్రణతి హైకోర్టుకు తెలిపారు. అయితే ఈ కార్యాలయాల తరలింపుపై ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై హైకోర్టు స్పందించింది. హెచ్ఆర్‌సీ, లోకాయుక్త వంటి సంస్థల ఏర్పాటు అనేది ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో భాగమని, కాబట్టి వాటిలో న్యాయస్థానం జోక్యం చేసుకోవడానికి కొన్ని పరిమితులు ఉంటాయని ధర్మాసనం పేర్కొంది. ఈ కార్యాలయాలను ఎక్కడ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ విధానానికి సంబంధించిన విష యం అని కోర్టు అభిప్రాయపడింది. ఈ కేసు విచారణలో భాగం గా, 2021లో ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ ప్రతి కోర్టు రికార్డుల్లోకి చేరలేదు. ఈ లోపం కారణంగా, కేసు విచారణను తదుపరి తేదీకి వాయిదా వేస్తున్నట్లు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరం జన్‌తో కూడిన ధర్మాసనం తెలిపింది.2021లో డాక్టర్ మద్దిపాటి శైలజ, ఏపీ సివిల్ లిబర్టీస్ అసోసియేషన్ (ఏపీసీఎల్ఏ) సంయుక్త కార్యదర్శి ఏకేఎన్ మల్లేశ్వరరావు హైకోర్టును ఆశ్రయించారు. రాష్ట్ర విభజన చట్టానికి విరుద్ధంగా లోకాయుక్త, హెచ్ఆర్‌సీ కార్యాలయాలను కర్నూలులో ఏర్పాటు చేయడాన్ని సవాలు చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు లోకా యుక్త, హెచ్ఆర్‌సీ కార్యాలయాలను తరలించడానికి అన్ని ఏర్పాట్లు చేశారని, ఇందుకోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని పిటిషనర్ల తరఫు వినిపించారు. అయితే, ఆ ప్రయత్నాన్ని విరమించి, కర్నూలులో ఈ న్నారు. శ్రీకాకు ళం నుంచి కర్నూలుకు వెళ్లడం చాలా కష్టమని, అందు వల్ల న్యాయ స్థానాలు, ట్రెబ్యునళ్లు, న్యాయ సంబంధ సంస్థలన్నీ రాజధాని అమరావతిలోని జస్టిస్ సిటీలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని న్యాయవాది ప్రసాదబాబు వాదించారు. రాష్ట్ర విభజన చట్టంలోని నిబంధనలకు ఇది విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. అప్పటి నుంచి ఈ కేసు విచారణ కొనసాగు తుండగా. మరోసారి ఏపీ హైకోర్టులో ఈ పిటిషన్ విచారణకు రాగా ప్రభుత్వం కార్యాలయాల తరలింపుపై క్లారిటీ ఇచ్చింది.

# జీ రామ్‌జీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 18:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'జీ రామ్‌జీ' పేరుతో తీసుకు వచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్షణ సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. దీంతో మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. లోక్ సభలో గందరగోళం.కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు.మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతుందని చెప్పుకొచ్చారాయన. %వీ+చీ=జు+రూ% అవినీతి సాధనం తప్ప మరొకటి కాదని, అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అనంతరం సభను వాయిదా వేశారు.సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్‌జీ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. 'బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది.' అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు ప్రియాంక.కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ. లోక్‌సభలో విపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిల్లు కాగితాలను చించివేశారని.. ఇది ఖండించాల్సిన అంశమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు లేదన్నారు. జీ రామ్‌జీ బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని.. అయినప్పటికీ విపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించడం దారుణమన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు ఏమాత్రం ఆమోదనీయం కాదన్నారు. 'మీకు వ్యతిరేకించే హక్కు ఉంది. కానీ, ఈ రకమైన ప్రవర్తన సరికాదు. బిల్లు ప్రతులను చించివేయడం, విమానాలు తయారు చేయడం, స్పీకర్‌పైకి విసరడం సరికాదు. దేశంలోనే అతిపురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. ఇలా ప్రవర్తించడం గర్హనీయం. బిల్లుకు పెట్టిన పేరును విపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. కానీ, రాముడి పేరు ఆ మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన పేరు. ఆయన తుదిశ్వాస విడిచే సమయంలోనూ 'హే రామ్' అనే అన్నారు.' అంటూ కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్ ముగ్గురు మావోయిస్టుల మృతి



**ఛత్తీస్‌గఢ్:** ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. సుక్మా జిల్లా గొల్లపల్లి అటవీ ప్రాంతం పరిధిలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్‌కు, మావోయిస్టులకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మ ృతి చెందినట్టు సమాచారం. అయితే, మ ృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది .ఉదయం నుంచే ఆ ప్రాంతంలో అప్పుడప్పుడూ కాల్పులు శబ్దాలు వినిపించాయి. దీంతో, అధికారులు హైఅలర్ట్‌లో ఉన్నారు. ఇక తాజా ఎన్‌కౌంటర్ తరువాత పోలీసులు ఆ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఆ ప్రాంతంలో నక్సల్స్ ఏరివేత చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. అక్కడ నక్సల్స్ కదలికలు ఉన్నాయన్న సమాచారంతో తొలుత భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఇంతలో నక్సలైట్స్ కాల్పులకు దిగడంతో భద్రతా బలగాలు కూడా ఎదురుకాల్పులకు దిగారు. ఈ ఘటనలో కొందరు మావోయిస్టులు మరణించినా గాయపడ్డ వారు అడవిలోకి పారిపోయినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు, అదనపు భద్రతా దళాలు కూడా రంగంలోకి దిగాయి. ఆ ప్రాంతం మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌కు సంబంధించి పోలీసులు పూర్తిస్థాయి ప్రకటన ఇంకా చేయాల్సి ఉంది. ఏరివేత చర్యలు మొత్తం పూర్తయ్యాక భద్రతా దళాలు.. మ ృతుల వివరాలు వెల్లడిస్తాయని సమాచారం. ప్రస్తుతం గొల్లపల్లి అటవీ ప్రాంతంలో పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్నాయి. జిల్లా యంత్రాంగా పరిస్థితిని నిశితంగా గమనిస్తోంది.

# 2026 అసెంబ్లీ ఎన్నికల్లో మా పోటీ దుష్టశక్తి 'డీఎంకే'తోనే



**కరూర్ :** తమిళనాట రాజకీయ అరంగేట్రం చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, అగ్ర నటుడు దళపతి విజయ్ సంచలన కామెంట్స్ చేశారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధికార పార్టీ డీఎంకేపై తీవ్రస్థాయి లో ధ్వజమెత్తారు. డీఎంకేను దృష్టశక్తిగా అభివర్ణించారు. తన పార్టీ టీవీకేను పవిత్ర శక్తిగా చెప్పుకొచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజమైన పోటీ పవిత్ర శక్తి – దుష్టశక్తి మధ్యనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.గురువారం ఈరోడ్‌లో నిర్వహించిన టీవీకే బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. దివంగత ఏఐఏడీఎంకే నేతలు ఎం.జి. రామచంద్రన్ (ఎంజీఆర్), జయలలితలు డీఎంకేను తరచూ దుష్టశక్తిగా పిలిచేవారని ఆయన గుర్తు చేశారు. అదే సంప్రదాయాన్ని తాము కూడా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. స్టాలిన్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విజయ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురవుతోందని ఆరోపించారు. రైతులు, సామాన్య ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. సెప్టెంబర్ 27న కరూర్‌లో జరిగిన టీవీకే ర్యాలీ తర్వాత విజయ్ నిర్వహించిన తొలి బహిరంగ సభ ఇదే కావడం గమనార్హం. ఆ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందిన నేపథ్యంలో, ఆ తర్వాత ఆయన కాంచీపురంలో పరిమిత సంఖ్యలో నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అలాగే పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంలో ఒక సభను నిర్వహించారు. అయితే తమిళనాడులో మాత్రం కరూర్ ఘటన తర్వాత నిర్వహించిన తొలి బహిరంగ సభ ఇదే. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తనపై కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే ప్రజల మద్దతుతో ఆ ప్రయత్నాలు విఫలమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. దివంగత సీఎంలు సీఎన్ అన్నాదురై, ఎంజీఆర్?లు తమిళ ప్రజలందరికీ స్ఫూర్తి అని, వారు ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని విజయ్ స్పష్టం చేశారు. తమ రాజకీయ ప్రసంగాల్లో వారి పేర్లు ప్రస్తావించడంపై ఎవరికీ అభ్యంతరం చెప్పే హక్కు లేదని ఆయన నొక్కి చెప్పారు.

# ప్రతిపక్ష నేత ఆగ్రహం రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఉందా



**బళ్లారి(బెంగళూరు):** జైల్లో ఉండే దొంగలకు, తీవ్రవాదులకు బయటినుంచి వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు అందుతున్నాయి. ఇది అత్యంత ప్రమాదకరంగా మారింది. బయట నాలుగు హత్యలు చేసి జైలుకు వెళ్లిన సీనా, అనేక నేరాలపై జైలుకెళ్లిన వారికి అక్కడే అన్నీ అందుతున్నాయని విధానసభ ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోక్ మండిపడ్డారు. బెళగావిలో జరుగుతున్న శీతాకాల సమావేశాల్లో బుధవారం ప్రత్యేక అంశంపై చర్చ సమయంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో ఉన్న పోలీసులు కొందరు దొంగలు, ఖూనీ కోర్లతో కలిసి నేరాలను ప్రోత్సహిస్తున్నారని అశోక్ ఆరోపించారు. జైలులో ఉంటూనే తీవ్రవాదులు, వివిధ హత్యకేసుల్లో శిక్ష అనుభవిస్తున్నవారు బయట నేరాలు చేయిస్తున్నారన్నారు. జైల్లోనే బర్డ్‌డేలు చేసుకుని కేక్ కట్‌చేయడం, గంజాయి తాగడం ఇలా అనేక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందుకు ఉదాహరణగా సభలో ఆయన పెన్‌డ్రైవ్‌ను సాక్ష్యంగా చూపారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఉందా.. చచ్చిందా అని ఆయన సభలో హోం మంత్రి పరమేశ్వర్‌ను ప్రశ్నించారు. దీనికి హోం మంత్రి సమాధానమిస్తూ.. ప్రతిపక్ష నాయకుడు చేస్తున్న ఆరోపణలను కొట్టిపారేశారు. కానీ వాస్తవాలు ఉంటే పరిశీలించి నేరాలకు పాల్పడే పోలీసులపై క్రమశిక్షణ తీసుకుంటామన్నారు.

# ఇక ఆ మూడు అంశాలపై మా సంస్థ దృష్టి

# ఇండిగో సంక్షోభం ముగిసిన వేళ సీఈఓ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 18:**ఇండిగో సంక్షోభం ముగిసిన అనంతరం ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సర్వీసులు పునరుద్ధణ తర్వాత ఇండిగోను పునర్నిర్మించడంపైనే దృష్టి సారించామని అన్నారు. ఇండిగో దృష్టి ఇప్పుడు మూడు అంశాలపై ఉంద న్నారు. ఇటీవలే ఇండిగోకు చెందిన వేలాది విమానాలను రద్దు కావడం, విమానాశ్రయాలలో లక్షలాది మంది ప్రయాణికు లకు ఇబ్బంది పడ్డారు. ఈ క్రమంలో ఇండిగో సంక్షోభ సమయంలో తనకు అండగా నిలిచిన సిబ్బందికి ఆ సంస్థ సీఈఓ ధన్యవాదా లు తెలియజేశారు. ఇండిగో ఉద్యోగులను ఉద్దేశిస్తూ ఓ వీడియో ను రిలీజ్ చేశారు.'ఏవియేషన్ కన్సల్టింగ్ నిపుణుడి నియామకం'"కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత విమానయాన సంస్థ ఇండిగోకు పునర్నిర్మించడంపైనే దృష్టి సారించాం. ఇటీవలి విమాన సర్వీసుల భారీ అంతరాయాలకు మూల కారణాన్ని విశ్లేషించేందుకు ఇండిగో బోర్డు ఒక విమానయాన నిపుణుడిని నియమించింది. డిసెంబర్ 9న నేను ఇండిగో కార్యకలాపాల స్థిరీకరణ గురించి తెలియజేశాను. ఇప్పుడు (గురువారం) మేము మా సంస్థకు చెందిన 2,200 విమాన సర్వీసులను పునరుద్ధరించాం. ప్రస్తుతం మేము మూడు విషయాలపై దృష్టి సారిస్తున్నాం. స్థిరత్వం, మూల కారణాల విశ్లేషణ, విమానయాన సంస్థను పునర్నిర్మించడం వంటి వాటిపై దృష్టి పెడుతున్నాం" అని పీటర్ ఎల్బర్స్ పేర్కొన్నారు."నేను, నాయకత్వ బృందంతో కలిసి ఇండిగో ఉద్యోగులను కలుస్తాను. అంతరాయాల సమయంలో వారు ఎదుర్కొన్న సవాళ్లను తెలుసుకుంటాను. ఎయిర్ లైన్స్ ఒక సవాలుతో కూడిన కాలం తర్వాత బలంగా ఉద్భవించింది. మళ్లీ సర్వీసులు ప్రారంభమయ్యాయి. ఇటీవలి ఇండిగో సంక్షోభం సమయంలో ఐక్యంగా ఉన్న ఉద్యోగులకు కృతజ్ఞతలు. ప్రియమైన ఇండిగో సహోద్యోగులారా గత రెండు వారాలు మనందరికీ చాలా సవాల్?గా మారాయి. ఆ సమయంలో మద్దతుగా ఉన్న పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, విమానాశ్రయ సిబ్బంది, కంట్రోల్ ఆపరేషన్స్, కస్టమర్ సర్వీస్ బృందాలకు ధన్యవాదాలు. ఇండిగో సంక్షోభం నుంచి త్వరగా బయటపడి తమ కార్యకలాపాలను వేగంగా ప్రారంభించింది. ఇకపై ఉద్యోగులు ప్రశాంతంగా ఉండాలి. వారు తమ బాధ్యతలపై దృష్టి సారించాలి. సంక్షోభానికి సంబంధించి వస్తున్న ఊహాగానాలకు దూరంగా ఉండాలి. అంతరాయాల సమయంలో ఉద్యోగులు ఎదుర్కొన్న సవాళ్లు, ఇబ్బందుల గురించి తెలుసుకునేందుకు నాతో సహా నాయకత్వ బృందం పనిచేస్తోంది" అని పీటర్ వెల్లడించారు.ఇండిగో ప్రయాణాన్ని గుర్తు చేసుకున్న సీఈఓఅలాగే ఇండిగో 19 సంవత్సరాల ప్రయాణాన్ని సైతం పీటర్ ఎల్బర్స్ గుర్తుచేసుకున్నారు. "2006లో అంటే 19 ఏళ్ల క్రితం ఒక విమానంతో ఇండిగో ప్రయాణం ప్రారంభమైంది. ఇప్పుడు ఇండిగో సిబ్బంది ఏకంగా 65,000 మంది. ఈ 19 ఏళ్లలో 850 మిలియన్లకు పైగా కస్టమర్లు ఇండిగో విమానాల్లో ప్రయాణించారు. ఏ లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించామో ఆ విధంగానే భారత్ లో సేవలు అందిస్తున్నాం. ఇండిగో విశ్వసనీయత, నమ్మకం, క్రమశిక్షణ, కస్టమర్ల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని దేశానికి సేవ చేస్తూనే ఉంటుంది." అని పీటర్ స్పష్టం చేశారు.మరోవైపు, విమానాల రద్దు, ప్రయాణీకుల ఇబ్బందులపై ఇండిగోపై దాఖలు చేసిన కొత్త ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్ )ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్ లో లేవనెత్తిన సమస్యలు కోర్టు ముందు పెండింగ్ లో ఉన్న రిట్ పిటిషన్ లో ఇప్పటికే పరిశీలనలో ఉన్నాయని పేర్కొంది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు నిర్ణయం తీసుకుంది.ఇండిగో సంక్షోభండిసెంబరు 2 నుంచి దేశవ్యాప్తంగా వందలాది ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. అనేక రోజుల పాటు ఈ సంక్షోభం ఉంది. ఈ క్రమంలో ప్రయాణికులు ఎయిర్ పోర్టుల్లో ఇబ్బంది పడ్డారు. అలాగే చాలా మంది ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఇదే అంశం పార్లమెంట్ ను సైతం కుదిపేసింది. దీంతో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వివరణ ఇచ్చారు.

# బంగ్లాదేశ్‌లో మరో రెండు భారత వీసా కేంద్రాలు మూసివేత





**బంగ్లాదేశ్ :** పొరుగుదేశమైన బంగ్లాదేశ్‌లో మరో రెండు భారత వీసా కేంద్రాలు మూతపడ్డాయి. రాజ్‌షాహి , ఖుల్నాలోని వీసా కేంద్రాలను భారత్ మూసేసింది. రాజధాని ఢాకాలోని వీసా కేంద్రాన్ని ఇప్పటికే భారత్ మూసివేసిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ నాయకులు, అసాంఘిక శక్తుల నుంచి బెదిరింపుల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా వీసా కేంద్రాలను భారత్ మూసివేసింది. 'భద్రతా పరిస్థితుల దృష్ట్యా రాజ్‌షాహి, ఖుల్నాలోని వీసా కేంద్రాలను మూసివేస్తున్నాం. వీసా దరఖాస్తు కోసం ఈరోజు బుక్ అయిన అపాయింట్‌మెంట్ స్లాట్‌లను మరో తేదీకి మారుస్తాం' అని భారత్ ప్రకటించింది.మరోవైపు ఢాకాలోని జమున ఫ్యూచర్ పార్క్‌లో భారత వీసా అప్లికేషన్ సెంటర్ భారత్ బుధవారం మూసివేసిన విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలు కొరవడ్డాయి. ఆ దేశంలో రోజురోజుకు సురక్షిత వాతావరణం తగ్గిపోతుండడాన్ని సీరియస్‌గా తీసుకున్న విదేశీ మంత్రిత్వ శాఖ భారత్‌లోని బంగ్లా దౌత్యాధికారికి ఉదయం సమన్లు జారీ చేసింది. ఆ కొద్దిసేపటికే ఢాకా వీసా అప్లికేషన్ సెంటర్లో సేవలకు మంగళం పాడింది. ఇప్పుడు తాజాగా మరో రెండు వీసా సెంటర్ల సేవలను నిలిపివేసింది.

# అసెంబ్లీలో రమ్మీ ఆడిన మంత్రి శాఖ తొలగింపు



**ముంబై:** అసెంబ్లీలో రమ్మీ ఆడిన మంత్రిని పదవి నుంచి తొలగించారు. అయితే సీఎంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో ఏ పదవీ లేని మంత్రిగా కేబినెట్‌లో ఆయన ఉన్నారు. బీజేపీ పాలిత మహారాష్ట్రలో ఈ సంఘటన జరిగింది. ఈ ఏడాది ప్రారంభంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మొబైల్ ఫోన్‌లో రమ్మీ ఆడుతూ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్ వర్గం) క్రీడా మంత్రి మాణిక్‌రావు కోకాటే పట్టుబడ్డారు. ఆయనపై చర్యలు తీసుకుంటామని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ నాడు హెచ్చరించారు. అయితే మహాయుతి కూటమి ప్రభుత్వంలో ఒత్తిడి వల్ల మిన్నకుండిపోయారు.కాగా, 1995 గృహనిర్మాణ కుంభకోణం కేసులో మంత్రి మాణిక్‌రావు కోకాటే, ఆయన సోదరుడ్ని ముంబై కోర్టు దోషిగా నిర్ధారించింది. రెండేళ్లు జైలు శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును బాంబే హైకోర్టులో ఆయన సవాల్ చేశారు. అయితే శుక్రవారం విచారణ జరుపుతామని కోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో బుధవారం మంత్రి పదవికి ఆయన రాజీనామా చేశారు. అరెస్ట్ నుంచి తప్పించుకునేందుకు ముంబై ఆసుపత్రిలో చేరారు.మరోవైపు మాణిక్‌రావు కోకాటే కోర్టు వ్యవహారంపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. కూటమి ప్రభుత్వంలో భాగమైన డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌తో చర్చించారు. గతంలో షిండే వర్గం మంత్రులపై ఆరోపణలు, కోర్టు కేసుల్లో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఫడ్నవీస్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మాణిక్‌రావు కోకాటేను క్రీడా మంత్రిత్వ బాధ్యతల నుంచి గురువారం తొలగించారు. ఎమ్మెల్యే అనర్హత అంశం ఇంకా తేలకపోవడంతో ఆయన రాజీనామాను ఆమోదించలేదు. ఈ నేపథ్యంలో ఏ పదవి లేని మంత్రిగా కేబినెట్‌లో ఆయన ఉన్నారు.

# 10 నెలల్లో 8 యుద్ధాలు ఆపా



**అమెరికా:** తాను ఎనిమిది యుద్ధాలు ఆపానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి చాటింపు వేసుకున్నారు. ఇందుకు టారిఫ్‌లే కారణమని పేర్కొన్నారు. ఆంగ్లభాషలో 'టారిఫ్' అనే పదం తనకు చాలా ఇష్టమైన పదం అని ట్రంప్ పునరుద్ఘాటించారు.'పది నెలల్లో ఎనిమిది యుద్ధాలను ఆపాను . ఇరాన్ అణు ముప్పును నాశనం చేశాను. గాజాలో యుద్ధాన్ని ఆపి.. మూడు వేల సంవత్సరాల్లో పశ్చిమాసియాలో తొలిసారి శాంతిని నెలకొల్పా. ఎంతోమంది బందీలను విడుదల చేయించాను' అని ట్రంప్ తెలిపారు. అదేవిధంగా సుంకాల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. అమెరికాలో 18 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించగలిగామని ఈ సందర్భంగా తెలిపారు. ఇదంతా సుంకాల కారణంగానే సాధ్యమైందన్నారు.ఈ సందర్భంగా అమెరికాకు చెందిన ప్రతి సైనికుడికి ట్రంప్ 1,776 డాలర్ల నగదు బహుమతి ప్రకటించారు. 1.45 మిలియన్లకు పైగా సైనికులు క్రిస్మస్ కానుగా ఒక్కొక్కరు 1,776 డాలర్ల నగదు అందుకుంటారని తెలిపారు. ఇది వారి సేవ, త్యాగానికి గుర్తింపుగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సుంకాల కారణంగా ఎవరూ ఊహించనంత డబ్బు సంపాదించినట్లు చెప్పారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్లు సాయపడిందని ట్రంప్ వివరించారు.

# వార్నింగ్ ఇచ్చినా వినని అభిమాని



భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య లక్నోలో జరగాల్సిన నాలుగో టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. అయితే, మైదానం వెలుపల టీమిండియా స్పీడ్‌స్టర్ జస్ప్రీత్ బుమ్రా ప్రవర్తన ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా ఎంతో ప్రశాంతంగా ఉండే బుమ్రా, ఎయిర్‌పోర్ట్‌లో ఒక అభిమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అసలేం జరిగింది?..

ఎయిర్‌పోర్ట్‌లో బుమ్రా క్యూలో నిలబడి ఉన్న సమయంలో, పక్కనే ఉన్న ఒక అభిమాని ఆయన అనుమతి లేకుండా సెల్ఫీ వీడియో తీయడం ప్రారంభించాడు. అది గమనించిన బుమ్రా, మొదట అతన్ని సున్నితంగా హెచ్చరించారు. "వీడియో తీయకండి, ఫోన్ పడిపోతే నా తప్పు కాదు" అంటూ వార్నింగ్ ఇచ్చారు.వార్నింగ్ ఇచ్చినా వినకపోవడంతో.బుమ్రా హెచ్చరించినప్పటికీ, ఆ అభిమాని వీడియో తీయడం ఆపలేదు. పైగా "పర్వాలేదు సార్" అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. దీంతో సహనం కోల్పోయిన బుమ్రా, ఒక్కసారిగా ఆ అభిమాని చేతిలోని ఫోన్‌ను లాక్కున్నాడు. దీనికి సంబంధించిన దృశ్యాలు కెమెరాలో నిక్షిప్తమై సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

వీడియోలోని సంభాషణ ఇలా ఉందిఅభిమాని: "సార్, మీతోనే వస్తాను."బుమ్రా: "నీ ఫోన్ కింద పడిపోతే నన్నుఅడగకు."అభిమాని: "పర్వాలేదు సార్."బుమ్రా: "అవునా.. అయితే సరే" అంటూ వెంటనే అతని ఫోన్ లాక్కున్నారుసోషల్ మీడియాలో చర్చ..ఈ వీడియో చూసిన నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. కొంతమంది "బుమ్రాకు ఎంత అహంకారం" అని విమర్శిస్తుంటే, మరికొందరు మాత్రం "ప్రైవసీని గౌరవించని అభిమానులకు బుమ్రా సరైన గుణపాఠం చెప్పారు" అంటూ మద్దతు తెలుపుతున్నారు. ఏది ఏమైనా, ఎప్పుడూ కూల్‌గా ఉండే బుమ్రా ఇలా ఫైర్ అవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచిందిటీ20 సిరీస్‌లో భాగమైన బుమ్రా.జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టీం ఇండియా టీ20 సిరీస్‌లో పాల్గొంటున్నాడు. కటక్‌లో జరిగిన మొదటి టీ20లో అతను రెండు వికెట్లు పడగొట్టాడు. ముల్లన్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లో అతనికి వికెట్ దక్కలేదు. వ్యక్తిగత కారణాల వల్ల ధర్మశాలలో జరిగిన మూడో టీ20కి బుమ్రా దూరమయ్యాడు. లక్నోలో జరగాల్సిన నాల్గవ టీ20 రద్దు అయిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో ఐదవ, చివరి టీ20 డిసెంబర్ 19న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరగనుంది.

# బంగారం, వెండి కొనేందుకు ఇదే సరైన సమయమా




బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. దీని కారణంగా మధ్యతరగతి ప్రజలు బంగారం కొనాలంటే భయపడాల్సిన పరిస్థితి. మరి ఇలాంటి సమయంలో బంగారం కొనాలా? వద్దా? ఇది సరైన సమయమా అని చాలా మంది అయోమయంలో ఉన్నారు. ఈ విషయంలో నిపుణులు ఇచ్చిన వివరణను ఈ పోస్ట్‌లో వివరంగా తెలుసుకుందాం.దీరెకాలిక లక్ష్యంతో పెట్టుబడిదారులు బంగారం ధరలో గణనీయమైన తగ్గుదల ఉన్నప్పుడు కొనుగోలు చేయవచ్చని నిపుణులు అంటున్నారు. గత కొన్ని రోజులుగా ఆల్ టైమ్ గరిష' స్థాయికి పెరిగిన తర్వాత, గత మంగళవారం బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. దీనికి కారణం లాభాల బుకింగ్ అని చెబుతారు. అంటే బంగారంపై పెట్టుబడి పెట్టిన వారు భారీ ధరకి చేరుకోగానే అమ్మడం ప్రారంభిస్తారు. దీంతో డిమాండ్ తగ్గి ధర కూడా తగ్గుతుంది. అయితే ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం 65 శాతానికి పైగా రాబడిని ఇచ్చింది.అందువల్ల ఇది దీరెకాలిక పెట్టుబడిదారులకు కొనుగోలు అవకాశం అని, కానీ పూర్తిగా ధర పతనం ఉండదని అంటున్నారు. గత దశాబ్దాలలో బంగారానికి 2025 ఉత్తమ సంవత్సరం. 50 కంటే ఎక్కువ గరిష్టాలను తాకిన తర్వాత, ఇది 60 శాతానికి పైగా లాభాన్ని కూడా ఇచ్చింది. అదేవిధంగా ఈ సంవత్సరం వెండి బంగారం కంటే మెరుగైన పనితీరు కనబరిచింది. 1971 తర్వాత వెండికి ఇదే ఉత్తమ సంవత్సరం అని చెబుతారు. 60 శాతం పెరుగుదలతో బంగారం ధరలు ఈ సంవత్సరం చివర్లో దిద్దుబాటుకు గురయ్యే అవకాశం ఉంది. అయితే ప్రాథమిక అంశాలు అలాగే ఉన్నాయి. కాబట్టి పూర్తి స్థాయి పతనాన్ని ఆశించవద్దు. ప్రపంచ అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకు కొనుగోళ్ల అంచనాలు, తక్కువ వడ్డీ రేట్లు, కరెన్సీ బలహీనత బంగారం బలంగా ఉండటానికి ముఖ్య కారణాలు అని ఆయన అన్నారు.

# ఒక్కో సీజన్‌కు రూ. 170 కోట్లు



ఆట మాత్రమే కాదు, అది ఒక భారీ వ్యాపారం. ఈ వ్యాపారంలో అత్యంత విజయవంతమైన యజమానులలో షారూఖ్ ఖాన్ ఒకరు. కేవలం సినిమాల ద్వారానే కాకుండా, ఐపీఎల్ ఫ్రాంచైజీ కేకేఆర్ ద్వారా కూడా ఆయన కోట్లాది రూపాయల లాభాలను ఆర్జిస్తున్నారు.సంపాదన ఎలా వస్తుందిఒక ఐపీఎల్ జట్టుకు ఆదాయం ప్రధానంగా మూడు మార్గాల ద్వారా వస్తుంది.బీసీసీఐ రెవెన్యూ షేర్: టీవీ ప్రసార హక్కులు సెంట్రల్ స్పాన్సర్‌షిప్ ద్వారా వచ్చే లాభాల్లో కొంత భాగాన్ని బీసీసీఐ అన్ని జట్లకు పంచుతుంది.బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ స్పాన్సర్‌షిప్: జట్టు జెర్సీపై ఉండే లోగోలు, ఇతర స్థానిక స్పాన్సర్‌షిప్‌ల ద్వారా భారీ ఆదాయం లభిస్తుంది.టికెట్ అమ్మకాలు, ప్రైజ్ మనీ: మ్యాచ్ టికెట్ల అమ్మకాలు, టోర్నీలో గెలిస్తే వచ్చే ప్రైజ్ మనీ అదనం.లాభాల లెక్కలు (అంచనా):వార్షిక ఆదాయం: ఒక ఐపీఎల్ సీజన్ ద్వారా కేకేఆర్ సుమారు రూ. 250 నుంచి రూ. 270 కోట్ల వరకు ఆదాయాన్ని గడిస్తోంది.ఖర్చులు: ఆటగాళ్ల జీతాలు , జట్టు నిర్వహణ, ప్రయాణ ఖర్చులు వంటి వాటి కోసం సుమారు రూ. 100 కోట్లు ఖర్చు అవుతాయి.నికర లాభం : అన్ని ఖర్చులు పోను, ఒక్కో సీజన్‌కు కేకేఆర్ ఫ్రాంచైజీకి రూ. 150 నుంచి రూ. 170 కోట్ల నికర లాభం వస్తుందని నివేదికలు చెబుతున్నాయి.షారూఖ్ ఖాన్ వ్యక్తిగత వాటా: కేకేఆర్ జట్టులో షారూఖ్ ఖాన్‌కు 55 శాతం వాటా ఉంది (మిగిలిన వాటా జూహీ చావ్లా, ఆమె భర్త జయ్ మెహతా వద్ద ఉంది). ఈ లెక్కన, ఫ్రాంచైజీకి వచ్చే లాభాల్లో షారూఖ్ ఖాన్ వాటా ఒక్క ఏడాదికి సుమారు రూ. 80 కోట్ల వరకు ఉంటుందని అంచనా.పెరుగుతున్న నెట్ వర్త్: కేకేఆర్ జట్టు విలువ, ఐపీఎల్ ప్రాచుర్యం పెరగడం వల్ల షారూఖ్ ఖాన్ ఆస్తి భారీగా పెరిగింది. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 ప్రకారం, ఆయన నికర ఆస్తి విలువ సుమారు రూ. 12,490 కోట్లు. గత ఏడాదిలో ఆయన ఆస్తి సుమారు రూ. 5,000 కోట్లు పెరగడం గమనార్హం. ఇందులో కేకేఆర్ సాధించిన విజయాలు (ముఖ్యంగా 2024 ఐపీఎల్ టైటిల్) కీలక పాత్ర పోషించాయి.సినిమాల్లో పరాజయాలు ఎదురైనా, క్రికెట్ రంగంలో ఆయన వేసిన వ్యూహాలు బాక్సాఫీస్ హిట్ల కంటే ఎక్కువ ఫలితాలను ఇస్తున్నాయి. ఐపీఎల్ 2026 కోసం కేకేఆర్ ఇప్పటికే కామెరూన్ గ్రీన్ (రూ. 25.20 కోట్లు) వంటి ఆటగాళ్లను కొనుగోలు చేసి మరింత బలోపేతం అయింది. జట్టు విజయవంతమైతే, షారూఖ్ లాభాల బాట మరిన్ని రికార్డులను స ృష్టించడం ఖాయం.

# నెలకు రూ.7500 పెట్టుబడి



నేటి ద్రవ్యోల్బణ పరిస్థితుల్లో డబ్బు ఆదా చేయడం, పెట్టుబడి పెట్టడం సవాలుగా మారింది. ఆర్థిక భద్రత కోసం, %ర్రాఖీ, ూ్రూ%లలో ఏది ఎక్కువ రాబడినిస్తుందో తెలుసుకోవడం ముఖ్యం. నెలకు రూ.7,500 చొప్పున 15 ఏళ్లపాటు పెట్టుబడి పెడితే, %ర్రాఖీ% స్థిరమైన వ ృద్ధిని ఇస్తే, %ూ్రూ%లు అధిక రాబడితో గణనీయమైన సంపదను స ృష్టిస్తాయినేడు డబ్బు సంపాదించడం ఎంత కష్టమో, పొదుపు చేయడం, సరైన మార్గంలో పెట్టుబడి పెట్టడం మరింత సవాలుతో కూడున్నదిగా మారిపోయింది. ద్రవ్యోల్బణం పెరుగుతున్న ఈ యుగంలో నెలాఖరు నాటికి ప్రజల బడ్జెట్లు తరచుగా మారుతున్నాయి. అయితే ఆర్థిక భద్రత కోసం, మీరు ఎంత ఆదా చేస్తారు? ఆ పొదుపులను ఏ విధంగా పెట్టుబడి పెడతారు అనేది చాలా ముఖ్యం. నేడు డబ్బు సంపాదించడం ఎంత కష్టమో, పొదుపు చేయడం, సరైన మార్గంలో పెట్టుబడి పెట్టడం మరింత సవాలుతో కూడున్నదిగా మారిపోయింది. ద్రవ్యోల్బణం పెరుగుతున్న ఈ యుగంలో నెలాఖరు నాటికి ప్రజల బడ్జెట్లు తరచుగా మారుతున్నాయి. అయితే ఆర్థిక భద్రత కోసం, మీరు ఎంత ఆదా చేస్తారు? ఆ పొదుపులను ఏ విధంగా పెట్టుబడి పెడతారు అనేది చాలా ముఖ్యం.మీ భవిష్యత్తు అవసరాలకు సరైన పెట్టుబడి ఎంపికను ఎంచుకోవడం ఎల్లప్పుడూ ఒక పెద్ద సవాలు. ప్రజలు సాధారణంగా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ సురక్షితమైనదిగా భావిస్తుండగా, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ ఇప్పుడు సంపద స ృష్టి సాధనంగా స్థిరపడ్డాయి. మీరు నెలకు రూ.7,500 ఆదా చేస్తే రాబోయే 15 సంవత్సరాలలో ఏ పథకం ఎక్కువ రాబడిని ఇస్తుందో చూపించడానికి నేడు మనం గణాంకాలను ఉపయోగిస్తాం.మీ భవిష్యత్తు అవసరాలకు సరైన పెట్టుబడి ఎంపికను ఎంచుకోవడం ఎల్లప్పుడూ ఒక పెద్ద సవాలు. ప్రజలు సాధారణంగా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ సురక్షితమైనదిగా భావిస్తుండగా, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ ఇప్పుడు సంపద స ృష్టి సాధనంగా స్థిరపడ్డాయి. మీరు నెలకు రూ.7,500 ఆదా చేస్తే రాబోయే 15 సంవత్సరాలలో ఏ పథకం ఎక్కువ రాబడిని ఇస్తుందో చూపించడానికి నేడు మనం గణాంకాలను ఉపయోగిస్తాం.మీరు ఏడాదికి రూ.90,000 పొదుపు చేయగలిగితే.. అది నెలకు రూ.7,500 అవుతుంది. దీన్ని పెట్టుబడి పెట్టడానికి రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి %ర్రాఖీ%, రెండోది %ూ్రూ%. రెండూ సాధారణ పెట్టుబడికి అదుతేమైన ఎంపికలు, కానీ వాటి రాబడి 15 సంవత్సరాల కాలంలో గణనీయంగా మారుతుంది. మీరు ఏడాదికి రూ.90,000 పొదుపు చేయగలిగితే.. అది నెలకు రూ.7,500 అవుతుంది. దీన్ని పెట్టుబడి పెట్టడానికి రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి %ర్రాఖీ%, రెండోది %ూ్రూ%. రెండూ సాధారణ పెట్టుబడికి అదుతేమైన ఎంపికలు, కానీ వాటి రాబడి 15 సంవత్సరాల కాలంలో గణనీయంగా మారుతుంది్రాఖీ%లో మీకు ఎంత రాబడి వస్తుంది?.. ముందుగా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (%ర్రాఖీ%) గురించి మాట్లాడుకుంటే.. ఈ పథకం తమ డబ్బుతో ఎటువంటి రిస్క్ తీసుకోకూడదనుకునే వారికి అనువైనదిగా పరిగణించబడుతుంది. మీరు 15 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం రూ.90,000 ఈ ఖాతాలో జమ చేస్తే, ప్రస్తుత వడ్డీ రేటు 7.1 శాతం, ఈ పెట్టుబడి ప్రభుత్వ రక్షణను అందిస్తున్నప్పటికీ, స్థిర వడ్డీ రేటు కారణంగా వ ృద్ధి రేటు నెమ్మదిగా ఉంటుంది. 15 సంవత్సరాల తర్వాత మీ మొత్తం డిపాజిట్ రూ. 13.5 లక్షలు అవుతుంది. వడ్డీతో కలిపి సుమారు రూ.24.4 లక్షల కార్పస్‌ను మీకు ఎంత రాబడి వస్తుంది?.. ముందుగా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ గురించి మాట్లాడుకుంటే.. ఈ పథకం తమ డబ్బుతో ఎటువంటి రిస్క్ తీసుకోకూడదనుకునే వారికి అనువైనదిగా పరిగణించబడుతుంది. మీరు 15 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం రూ.90,000 ఈ ఖాతాలో జమ చేస్తే, ప్రస్తుత వడ్డీ రేటు 7.1 శాతం, ఈ పెట్టుబడి ప్రభుత్వ రక్షణను అందిస్తున్నప్పటికీ, స్థిర వడ్డీ రేటు కారణంగా వ ృద్ధి రేటు నెమ్మదిగా ఉంటుంది. 15 సంవత్సరాల తర్వాత మీ మొత్తం డిపాజిట్ రూ. 13.5 లక్షలు అవుతుంది. వడ్డీతో కలిపి సుమారు రూ.24.4 లక్షల కార్పస్‌ను ఇస్తుంది.ఇప్పుడు మ్యూచువల్ ఫండ్ %ూ్రూ%ల గురించి మాట్లాడుకుందాం. రిస్క్ కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ, రాబడికి అవకాశం కూడా అంతే బలంగా ఉంటుంది. మీరు అదే రూ.90,000 సంవత్సరానికి (నెలకు రూ.7,500) %ూ్రూ%లో పెట్టుబడి పెడితే మంచి రాబడి పొందవచ్చు. స్టాక్ మార్కెట్ చారిత్రక పనితీరు ఆధారంగా, దీరెకాలికంగా సగటున 12 శాతం వార్షిక రాబడిని ఊహించవచ్చు. 15 సంవత్సరాల పాటు ప్రతి నెలా రూ.7,500 డిపాజిట్ చేయడం ద్వారా, కాంపౌండింగ్ ఇంట్రెస్ట్‌తో మీ డబ్బు వేగంగా పెరుగుతుంది. 15 సంవత్సరాల తర్వాత మీ మొత్తం కార్పస్ సుమారు రూ.37.8 లక్షలకు చేరుకుంటుంది. ఇప్పుడు మ్యూచువల్ ఫండ్ గురించి మాట్లాడుకుందాం. రిస్క్ కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ, రాబడికి అవకాశం కూడా అంతే బలంగా ఉంటుంది. మీరు అదే రూ.90,000 సంవత్సరానికి (నెలకు రూ.7,500) పెట్టుబడి పెడితే మంచి రాబడి పొందవచ్చు. స్టాక్ మార్కెట్ చారిత్రక పనితీరు ఆధారంగా, దీరెకాలికంగా సగటున 12 శాతం వార్షిక రాబడిని ఊహించవచ్చు. 15 సంవత్సరాల పాటు ప్రతి నెలా రూ.7,500 డిపాజిట్ చేయడం ద్వారా, కాంపౌండింగ్ ఇంట్రెస్ట్‌తో మీ డబ్బు వేగంగా పెరుగుతుంది. 15 సంవత్సరాల తర్వాత మీ మొత్తం కార్పస్ సుమారు రూ.37.8 లక్షలకు చేరుకుంటుంది.

# భారత్‌కు ఆడటమే లక్ష్యం



తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆటపై చిన్ననాటి నుంచే మక్కువ పెంచుకున్న ఆ కుర్రాడు క్రీజులోకి వచ్చాడంటే ప్రత్యర్థి బౌలర్లు బెంబేలెత్తాల్సిందే. ఏడేండ్ల వయసు నుంచే క్రికెట్‌పై ఆసక్తి తో ఆటలో ఏండ్ల తరబడి కఠోర శ్రమ, మొక్కవోని దీక్షతో హైదరాబాద్ జట్టుకు అండర్-14 స్థాయి నుంచే ఆడుతున్న ఆ యువ సంచలనం.. అంతర్జాతీయ క్రికెటర్లు పోటీపడే ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించేందుకు సిద్ధమయ్యాడు. రెండ్రోజుల క్రితం అబుదాబిలో ముగిసిన ఐపీఎల్ మినీవేలంలో రాజస్థాన్ రాయల్స్ దక్కించుకున్న కరీంనగర్ కుర్రాడు పేరాల అమన్‌రావు.. భవిష్యత్‌లో భారత క్రికెట్ జట్టుకు ఆడటమే తన లక్ష్యమని అంటున్నాడు.బీసీసీఐ నిర్వహించే టీ20 టోర్నీ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (స్మాట్)లో హైదరాబాద్ తరఫున ఆడుతూ సంచలన ప్రదర్శనలతో సత్తాచాటిన అమన్‌రావును ఐపీఎల్ మినీ వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ. 30 లక్షల కనీస ధరతో దక్కించుకుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న 21 ఏండ్ల అమన్‌రావు.. కరీంనగర్ నుంచి ఐపీఎల్ వరకూ సాగిన తన ప్రయాణంపై నమస్తే తెలంగాణతో పంచుకున్న విశేషాలు..ఏడేండ్ల ప్రాయం నుంచే.ఏడేండ్ల వయసులోనే బ్యాట్ పట్టిన అమన్.. అండర్-11, అండర్-14, అండర్-15, అండర్-16, అండర్-19 విభాగాల్లో నిలకడగా ఆడుతూ ఒక్కో మెట్టు ఎక్కుతూ ప్రస్తుతం హైదరాబాద్ అండర్-23 జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. 2018లో బీసీసీఐ నిర్వహించిన విజయ్ మర్చంట్ ట్రోఫీలో హైదరాబాద్ అండర్-16కు ఆడుతూ కేరళపై 238లి పరుగులు సాధించడంతో అతడి ప్రతిభ వెలుగులోకి వచ్చింది. అమన్ సత్తా గమనించిన హెచ్‌సీఏ.. 2019లో అండర్-16 జట్టుకు అతడిని సారథిగా నియమించింది.అదే క్రమంలో బీసీసీఐ నిర్వహించే కూచ్‌బెహార్, వినూ మన్కడ్ ట్రోఫీల్లో హైదరాబాద్ అండర్-19 జట్టుకు ఆడాడు. 2022-23 సీజన్‌లో హెచ్‌సీఏ అండర్-19 జట్టు (కూచ్‌బెహార్ ట్రోఫీలో)కు ఆడుతూ 3 మ్యాచ్‌ల్లోనే 409 రన్స్ చేశాడు. ఇందులో మూడు శతకాలు ఉండటం గమనార్హం. 2023-24 సీజన్‌లోనూ అతడి జోరు కొనసాగింది. సీకే నాయుడు ట్రోఫీలో హైదరాబాద్ జట్టు తరఫున ఏకంగా 79 సగటుతో 709 రన్స్ చేసి సెలక్టర్ల దృష్టిలో పడ్డాడు. ఆ సీజన్‌లో హైదరాబాద్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇక 2024 స్మాట్‌లో తన అరంగేట్ర మ్యాచ్‌లోనే 67 రన్స్ చేసిన అతడు.. తాజా సీజన్‌లోనూ మెరుపులు మెరిపించి రాజస్థాన్ ఫ్రాంచైజీ ద ృష్టిని ఆకర్షించాడు.దూకుడే బలంఆరంభం నుంచే వేగంగా ఆడాల్సిన టీ20 ఫార్మాట్ అమన్‌కు సరిగ్గా నప్పుతుంది. మొదటి బంతి నుంచే బౌలర్లపై ఆధిపత్యం చెలాయించే అమన్ కూడా కెరీర్ ఆరంభం నుంచీ ఓపెనర్‌గా రాణిస్తున్నాడు. టీ20ల్లో అతడి స్ట్రైక్ రేట్ 162గా ఉండటం గమనార్హం.నాన్నే సూర్తి.అమన్‌ది ఉమ్మడి కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లి. ప్రస్తుతం అతడి కుటుంబం హైదరాబాద్‌లో ఉంటున్నది. నాన్న (పేరాల మధుసూదన్ రావు) కూడా క్రికెటరే. కరీంనగర్ హిందూ క్రికెట్ జట్టు తరఫున ఆయన జిల్లా స్థాయి క్రికెట్ ఆడారు. అమన్ తాత గోపాల్‌రావు గత జడ్పీ పాలకవర్గంలో వైస్‌చైర్మన్‌గా పనిచేశారు. నాన్నే అమన్‌కు సూర్తి. ఆటపై చిన్నప్పట్నుంచే మక్కువ పెంచుకున్న అమన్ ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు సైతం అతడిని ఆ దిశగా ప్రోత్సహించారు. చిన్నప్పుడు మారేడుపల్లిలోని సెయింట్ జోన్స్‌లో శిక్షణ తీసుకున్న అమన్.. చదువును ఎప్పుడూ అశ్రద్ధ చేయలేదు. ప్రస్తుతం అతడు ఎంబీఏ చేస్తున్నాడు.శ్రమకు దక్కిన ఫలితం: మధుసూదన్ రావుఅమన్ ఐపీఎల్‌లో అవకాశం దక్కించుకోవడం మా కుటుంబానికి పండుగ వంటిది. నా కొడుకు ఇన్నాళ్ల కష్టానికి దక్కిన ఫలితం ఇది. 8వ తరగతి నుంచి క్రికెట్‌నే కెరీర్‌గా ఎంచుకుని శ్రమిస్తున్నా అమన్ ఏనాడూ చదువులను పక్కన పెట్టలేదు. రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ సాగుతున్నాడు.టీమ్‌ఇండియాకు ఆడటమే నా కల: అమననాన్న సూర్తితో చిన్ననాటి నుంచే క్రికెట్‌పై ఇష్టం పెరిగింది. పసిప్రాయం నుంచే నాన్న క్రికెట్ మెళుకువలు నేర్పేవారు. తల్లిదండ్రుల మద్దతుతో ముందుకు సాగుతున్నా. పరిస్థితులకు తగ్గట్టుగా ఆటను మార్చుకోవడం నా బలం. ఐపీఎల్‌లో ఆడే అవకాశం దక్కినందుకు సంతోషంగా ఉంది. నన్ను నేను నిరూపించుకోవడానికి ఇదొక చక్కని వేదిక. భవిష్యత్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాలన్నది నా లక్ష్యం.

# మూడో రోజూ నష్టాల్లో మార్కెట్




ముంబై: అమ్మకాల జోరుతో స్టాక్ మార్కెట్ వరుసగా మూడో రోజూ నష్టాలతో ముగిసింది. సెన్సెక్స్ 120.21 పాయింట్ల నష్టంతో 84,559.65 వద్ద ముగియగా, నిఫ్టీ 41.55 పాయింట్ల నష్టంతో 25,818.55 వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఒక దశలో 263.88 పాయింట్లు నష్టపోయి 84,415.98 పాయింట్ల ఇంట్రా డే కనిష' స్థాయిని తాకిన సమయంలో ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంకు, ఇనోసీస్, మారు తి సుజుకీ కంపెనీల షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో కొద్ది గా కోలుకుంది. అయినా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, బీఈఎల్, టైటాన్, ఏసియన్ పెయింట్స్ కంపెనీల షేర్లలో అమ్మకాల ఒత్తిడి బుధవారం సూచీలను నష్టాలవైపు నడిపించాయి.నెఫ్రోకేర్ షేర్ల శుభారంభం: హైదరాబాద్ కేంద్రంగా డయాలసిస్ సేవలందించే నెఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్ లిమిటెడ్ షేర్లు లిస్టింగ్‌లో శుభారాంభాన్నిచ్చాయిఅమ్మకాల జోరుతో స్టాక్ మార్కెట్ వరుసగా మూడో రోజూ నష్టాలతో ముగిసింది. సెన్సెక్స్ 120.21 పాయింట్ల నష్టంతో 84,559.65 వద్ద ముగియగా.. ఇష్యూ ధర రూ.460 కాగా ఈ కంపెనీ షేర్లు బీఎసఈలో 6.89్న లాభంతో రూ.491.70 వద్ద లిస్టయ్యాయి. ఇంట్రాడేలో 8.41్న లాభంతో రూ.498.70కి చేరినప్పటికీ ఈ షేరు చివరికి 2.52్న లాభంతో రూ.471.60 వద్ద ముగిసింది.

# వందల కోట్ల ఆస్తులు




'ధురంధర్' సూపర్ హిట్ సినిమాతో నటుడు అక్షయ్ ఖన్నా క్రేజ్ మరింత పెరిగింది . ఈ సినిమాలో ఆయన నెగటివ్ పాత్ర పోషించారు. విలన్ అయినప్పటికీ హీరోగా కంటే ఆయనకే ఎక్కువగా ప్రశంసలు లభిస్తున్నాయి. మెరుస్తున్నారు. రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాలో , అక్షయ్ ఖన్నా రెహ్మాన్ డకైట్ అనే పవర్ ఫుల్ విలన్ పాత్రను పోషిం చాడు. కాగా ఈ ఏడాది ప్రారంభంలో విక్కీ కౌశల్ హీరోగా నటించిన చావా మూవీలో ఔరంగ జేబు పాత్రలో అదుతేంగా నటించి అందరి మన్ననలు అందుకున్నాడు అక్షయ్ ఖన్నా. ఇప్పుడు 'ధురంధర్' సినిమాలోనూ తన నటనతో రి అందరి ద ృష్టిని ఆకర్షించాడీ సీనియర్ హీరో. కాగా అక్షయ్ ఖన్నా వయసు ఇప్పుడు సుమారు 50 సంవత్సరాలు. అయితే ఇప్పటికీ ఆయన వివాహం చేసుకోలేదు. దానికి ఒక కారణం ఉంది. అక్షయ్ ఖన్నా గతంలో ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పెళ్లి గురించి మాట్లాడారు. 'నాకు బాధ్యతలు వద్దు. నేను ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతాను. నేను ఎవరి గురించి ఆందోళన చెందాల్సిన అవసరం రాకూడదు. నేను నా గురించి మాత్రమే ఆలోచించాలి. నాకు ఈ అదుతేమైన జీవితం ఉంది. నేను దానిని ఎందుకు నాశనం చేసుకోవాలి? పెళ్లి చేసుకోవాలని నిర?యించుకునే ముందు, మీకు సరిపోయే అమ్మాయిని వెతుక్కోవాలి. ఇష్టం లేకపోయినా వివాహం చేసుకోవడం సరైనది కాదు. మీ కుటుంబం వివాహం చేసుకోవాలని మీపై ఒత్తిడి తీసుకురావడం కూడా తప్పే'." పెళ్లి చేసుకోవడం నాకు ఇష్టం లేదు. పెళ్లికి నేను సరైన వ్యక్తిని కాదు. వివాహం అనేది ఒక నిబద్ధత. అది జీవితంలో ఒక పెద్ద మార్పు. మీరు మీ జీవితాన్ని వేరొకరితో పంచుకున్నప్పుడు, మీకు పూర్తి నియంత్రణ ఉండదు. నా జీవితంపై నాకు పూర్తి నియంత్రణ కావాలి' అని అక్షయ్ ఖన్నా చెప్పారు. ఈ ఏడాది ఎక్కువ మంది చూసిన క్రైమ్ సిరీస్.. తెలుగులోనూ స్ట్రీమింగ్అక్షయ్ ఖన్నా ప్రముఖ బాలీవుడ్ నటుడు వినోద్ ఖన్నా కుమారుడు. 2025 నాటికి ఆయన మొత్తం ఆస్తులు రూ.167 కోట్లుగా అంచనా ఉంది. ఆయనకు చాలా చోట్ల ఆస్తులు ఉన్నాయి. అనేక బంగ్లాలు ఆయన పేరు మీద ఉన్నాయి. లగ్జరీ కార్లు ఉన్నాయి. సినిమాల్లో నటించడం ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. అక్షయ్ ఖన్నా రియల్ ఎస్టేట్ పెట్టుబడుల ద్వారా కూడా డబ్బు సంపాదిస్తున్నారు.



## ఫ్రెండ్స్‌తో ఫారిన్ వెకేషన్‌లో రష్మిక

రష్మిక మందన్నా హీరో విజయ్? దేవరకొండతో నిశ్చితార్థం చేసుకున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. అలానే వీరిద్దరు వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకోనున్నట్లు సమాచారం. ఈ రెండింటిపైనా ఇప్పటి వరకూ ఎలాంటి అఫీషియల్ సమాచారం బయటికి రానప్పటికీ, ప్రేక్షకులు ఇదే నిజమని నమ్ముతున్నారు. దానికి తోడు ఇటీవల పలు రష్మిక మీడియా సమావేశాలలో తన ఎంగేజ్‌మెంట్‌పై వస్తున్న వార్తలకు సంబంధించి హింట్స్ ఇస్తూ వచ్చారు. తాజాగా తాను వెకేషన్?కు వెళ్లిన ఫొటోలను సోషల్? మీడియాలో పోస్ట్? చేశారు. అలానే వాటి కింద రాసిన క్యాప్షం ఫ్యాన్స్ అందరిలో మరింత ఆసక్తి పెరిగేలా చేసింది. ఇంతకి ఆ క్యాప్షన్? ఏంటంటే వెకేషన్ కాదు బ్యాచిలర్ పార్టీరష్మిక నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ నవంబరు 07న విడుదల అయ్యింది. ఈ సినిమా థియేటర్లలో మంచి రెస్పాన్స్‌ను అందుకుంది. కథ, స్క్రీన్‌ప్లే , రష్మిక లుక్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ చిత్రంతో మరొక హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సినిమా తర్వాత తాజాగా తన స్నేహితులతో కలిసి శ్రీలంక ట్రిప్?నకు వెళ్లారు. అందులో అమ్మాయిలు మాత్రమే ఉన్నారు. దీంతో ఇది వెకేషన్‌లాగా లేదు, బ్యాచిలర్? పార్టీ చేసుకునేందుకు వెళ్లినట్లు ఉంది అంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ అంటున్నారు. ఈ ట్రిప్‌లో లేని వారు కూడా బెస్ట్!?రష్మిక షేర్ చేసిన ఫొటోలు మాత్రమే కాకుండా, వాటి కింద రాసుకొచ్చిన క్యాప్షన్ కూడా మరిత ఆసక్తి కలిగిస్తోంది. అందులో 'ఇది చిన్న ట్రిప్? అయినా, చాలా బెస్ట్ ట్రిప్' అంటూ రాశారు. ఇది చూసిన ప్రేక్షకులలో మరిన్ని సందేహాలు పుట్టుకొస్తున్నాయి. "నాకు ఇటీవల రెండు రోజులు సెలవు దొరికింది. దాంతో నా స్నేహితులతో కలిసి బయటకు వెళ్లే అవకాశం లభించింది. మేము శ్రీలంకలోని ఒక అందమైన ప్రదేశానికి ?వెళ్లాము. అమ్మాయిల ట్రిప్‌లు ఎంత చిన్నవైనా సరే, అవి ఇచ్చే అనుభూతులు చాలా ఎక్కువ!! నా స్నేహితురాళ్లు ది బెస్ట్?! కొందరు ఈ ట్రిప్‌లో లేరు, కానీ వారందరూ కూడా ది బెస్ట్? !!" అంటూ పోస్ట్? కింద రాసుకొచ్చారు. జరగబోయే పెళ్లికోసమేఆ ఫొటోల్లో ఆమె తన ఫ్రెండ్స్?తో కలిసి రష్మిక ఛిల్?? అవుతున్నారు. చుట్టూ ఉన్న అందమైన ప్రక ృతిని ఆస్వాదిస్తూ కనిపించారు. తన ఫ్రెండ్స్?తో కలిసి ఉత్సాహంగా పార్టీ చేసుకుంటున్నారు. ఇందులో రష్మిక డ్రస్సింగ్? చాలా స్టైలిష్?గా ఉంది. త్వరలో పెళ్లి జరగనున్నందునే ఇలా సడెన్?గా ట్రిప్ వెళ్లి ఉండొచ్చని నెటిజన్లు అంటున్నారు. మరి కొందరేమో పెళ్లితో సంబంధం లేకుండానే ట్రిప్?కు వెళ్లారెమో అంటూ కామెంట్స్? చేస్తున్నారు. కానీ ఈ వార్తలపై రష్మిక ఏ విధంగా స్పందించలేదు

# హద్దులు దాటిన అభిమానులు

కొన్నిసార్లు అభిమానం హద్దులు దాటితే అది అభిమానంగా కాకుండా వేధింపుగా మారుతుంది. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో కొంతమంది అభిమానుల ప్రవర్తనపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హీరోయిన్ నిధి అగర్వాల్‌కు ఇలాంటి షాకింగ్ అనుభవమే ఎదురైంది. ఆమెను చుట్టుముట్టిన అభిమానులు తోసేసుకుంటూ హీరోయిన్‌పైకి ఎగబడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న హారర్ కామెడీ థ్రిల్లర్ 'రాజాసాబ్'లో ముగ్గురు హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. ఈ చిత్రంలోని 'సహన సహన' పాటను బుధవారం (డిసెంబర్ 17) విడుదల చేశారు. ఈ సందరరేగా హైదరాబాద్‌లోని లూలూ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నిధి అగర్వాల్‌తో పాటు మరో హీరోయిన్ రిధి కుమార్ కూడా హాజరయ్యారు. సాంగ్ లాంచ్ కార్యక్రమానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈవెంట్ జరుగుతున్నంతసేపూ స్టేజ్ ముందు గుమిగూడిన అభిమానులు తోసుకుంటూనే కనిపించారు. అయితే ఈవెంట్ ముగిసిన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధి అగర్వాల్ బయటకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా అభిమానులు ఆమెపైకి ఎగబడారు. తోసుకుంటూ ముందుకు రావడం, చేతులు వేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించడంతో చివరికి నిధి అగర్వాల్ కారులోకి ఎక్కగలిగింది. కారులో కూర్చోగానే ఆమె "ఓ మై గాడ్" అంటూ షాక్‌కు గురైన ద ృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. ఈ ఘటనపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. కనీస కామన్ సెన్స్ లేకుండా అభిమానులు ప్రవర్తించారని మండిపడుతున్నారు. ఇది అభిమానమేం కాదని, పూర్తిగా టాక్సిక్ ఫ్యాన్ బిహేవియర్ అని వ్యాఖ్యానిస్తున్నారు. హీరోయిన్‌ను ఫిజికల్‌గా వేధించడమేనని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదని సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై సింగర్ చిన్మయి కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వీళ్లు మగాళ్లు కాదు, జంతువులు. జంతువుల కన్నా హీనంగా ప్రవర్తిస్తున్నారు. ఇలాంటి మానవ మ ృగాళ్లని వేరే గ్రహానికి పంపాలంటూ ఫైర్ అయింది. ఇదిలా ఉండగా, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది. జనవరి 9న థియేటర్లలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.



# చేతులు జోడించి వేడుకుంటున్నా



టెక్నాలజీ అనేది డైలీ లైఫ్‌ను ఇంకా ఈజీ చేయడానికే కానీ మనశ్శాంతిని దూరం చేసి జీవితాలను మరింత సంక్లిష్టం చేయడానికి కాదంటూ శ్రీలీల పోస్ట్ చేసారు. ఈ మధ్య సోషల్ మీడియాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పేరుతో జరుగుతున్న ప్రచారం, స ృష్టిస్తున్న అసభ్యకరమైన చిత్రాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వాటిపై చాలా మంది హీరోయిన్లు ఇప్పటికే తమ గళం విప్పారు. తాజాగా నటి శ్రీలీల సైతం దీనిపై రియాక్ట్ అయ్యారు. చేతులు జోడించి ప్రతి సోషల్ మీడియా యూజర్స్‌ని వేడుకుంటున్నాను.. దయచేసి ఇలాంటి జనరేటెడ్ నాన్సెన్స్‌ను ఎంకరేజ్ చేయకండి.. టెక్నాలజీని వాడుకోవడా నికి, దానిని దుర్వినియోగం చేయడానికి మధ్య చాలా పెద్ద వ్యత్యాసం ఉంది.. దాన్ని మనం గుర్తించాలంటూ ఆమె కోరుకున్నారు. సినీ పరిశ్రమలో ఉన్న ప్రతి అమ్మాయి.. ఆమె ఒక ఆర్టిస్ట్ అయినప్పటికీ, ఆమె ఎవరికో ఒకరికి కూతురు, మనవరాలు, సోదరి లేదా స్నేహితురాలు అయి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని శ్రీలీల పేర్కొన్నారు. కళను వ ృత్తిగా ఎంచుకుని.. పదిమందికి వినోదాన్ని, ఆనందాన్ని పంచే ఈ ఇండస్ట్రీలో.. మేము కూడా సురక్షితంగా ఉన్నామనే భరోసా మాకు కావాలి.. ఒక ప్రొటెక్టెడ్ ఎన్విరాన్‌మెంట్‌లో పనిచేస్తున్నామనే నమ్మకం మాకు కలగాలి అంతేకానీ టెక్నాలజీ మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఆయుధ ంగా మారకూడదంటూ ఎమోషనల్ నోట్ విడుదల చేసారు శ్రీలీల. తనుకున్న బిజీ షెడ్యూల్స్, షూటింగ్స్ వల్ల ఆన్‌లైన్‌లో జరుగుతున్న చాలా విషయాలు తన ద ృష్టికి రాలేదని.. తన శ్రేయోభిలాషులు, మిత్రులు ఈ విషయాన్ని నా ద ృష్టికి తెచ్చినప్పుడు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానన్నారు శ్రీలీల. ఇటీవల కాలంలో రష్మిక మందన్న, కత్రినా కైఫ్, ఆలియా భట్, కాజోల్ వంటి ఎంతోమంది స్టార్ హీరోయిన్లు డీప్‌ఫేక్ వీడియోల బారిన పడ్డారు. ఈ విషయమై సంబంధిత అధికారులు ఇప్పటికే రంగంలోకి దిగారు.. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని ఆశిస్తూ.. దయచేసి ఇలాంటి ఫేక్ కంటెంట్‌ని షేర్ చేయవద్దని, ఇండస్ట్రీకి మద్దతుగా నిలవాలని మనవి చేస్తున్నానని శ్రీలీల తెలిపారు.

# టైటిల్ రేస్‌లో ట్విస్ట్

## విన్నర్ ఎవరు అందరిలో పెరిగిన ఉత్కంఠ




బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 గ్రాండ్ ఫినాలేకు మూడే రోజులు మిగిలి ఉండటంతో విన్నర్ ఎవరు అనే అంశంపై భారీ ఉత్కంఠ నెలకొంది. మొదటినుంచి సీరియల్ బ్యూటీ తనూజ పేరు బలంగా వినిపించినప్పటికీ, చివరి వారంలో పోటీ పూర్తిగా మారిపోయినట్లు కనిపిస్తోంది. తాజాగా ఇమ్మాన్యుయేల్, కళ్యాణ్ పడాల పేర్లు గట్టిగా వినిపిస్తుండటంతో టైటిల్ రేస్ మరింత ఆసక్తికరంగా మారింది. ఈ సీజన్‌లో కామనర్స్‌గా హౌస్‌లోకి అడుగుపెట్టి టాప్ 5 వరకు వచ్చిన డీమాన్ పవన్, కళ్యాణ్ పడాల ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందారు. ముఖ్యంగా టాస్కుల్లో వారి ప్రదర్శన, ఆటతీరు, నిజాయితీ గేమ్ ప్లాన్ వారికి ప్రత్యేక ఫ్యాన్ బేస్‌ను తెచ్చిపెట్టింది. అలాగే తన మాటతీరు, ప్రవర్తనతో కళ్యాణ్ పడాల సపరేట్ ఫాలోయింగ్ క్రియేట్ చేసుకున్నాడు. అయితే, ఫ్యాన్ ఫాలోయింగ్ విషయంలో తనూజ మాత్రం ముందున్నారని చెప్పాలి. సీరియల్ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఆమెకు మొదటినుంచే బలమైన ఓటింగ్ సపోర్ట్ ఉంది. ఈ కారణంగా గత కొన్ని వారాల వరకు ఆమె టైటిల్ రేస్‌లో టాప్‌లో కొనసాగింది. కానీ ఫినాలే సమీపిస్తున్న కొద్దీ ఓటింగ్ లెక్కలు క్షణక్షణం మారుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ సీజన్ టైటిల్ కోసం తనూజ, కళ్యాణ్ పడాల, ఇమ్మాన్యుయేల్ మధ్య గట్టి పోటీ నెలకొంది. ముఖ్యంగా తనూజ, కళ్యాణ్ మధ్య ఓటింగ్ డిఫరెన్స్ చాలా తక్కువగా ఉందని తెలుస్తోంది. ఇటు తనూజ ఫ్యాన్స్, అటు కళ్యాణ్ ఫ్యాన్స్ 'తగ్గేదేలే' అన్నట్టుగా సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేస్తూ ఓటింగ్ పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ఇక నిన్నటి ఎపిసోడ్‌తో పరిస్థితి మరింత మారిపోయింది. బుధవారం ప్రసారమైన ఎపిసోడ్‌లో ఇమ్మాన్యుయేల్ జర్నీ వీడియో ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. మొదటి రోజు నుంచే తన కామెడీ టైమింగ్, మాటలతో ఎంటర్‌టైన్ చేస్తూ వచ్చిన ఇమ్ము, తన ప్రయాణాన్ని ఎమోషనల్‌గా చూపించడంతో ఓటింగ్‌లో అనూహ్యంగా దూసుకొచ్చినట్లు సమాచారం. దీంతో ముందుగా టైటిల్ రేస్‌లో వెనుకబడ్డ ఇమ్మాన్యుయేల్ ఇప్పుడు టాప్ కంటెండర్‌గా మారినట్లు సోషల్ మీడియా లెక్కలు చెబుతున్నాయి. మొత్తానికి, తనూజ, కళ్యాణ్ పడాల, ఇమ్మాన్యుయేల్ మధ్య ట్రైయాంగిల్ ఫైట్ నడుస్తుండటంతో బిగ్ బాస్ సీజన్ 9 విన్నర్ ఎవరు అనే ప్రశ్న మరింత ఉత్కంఠగా మారింది. గ్రాండ్ ఫినాలే రోజు వరకూ ఓటింగ్‌లో ఎలాంటి ట్విస్టులు జరుగుతాయో, చివరకు టైటిల్ ఎవరి ఖాతాలో పడుతుందో చూడాల్సిందే.

# ఇమ్ముా ఇదీ నీ మ్ముఇప్పటికైనా వేయండయ్యా ఓట్లు



బిగ్‌బాస్ సీజన్-9 ఎవరు విన్ అవుతారు అనేదానికంటే నిజంగా విజేత అయ్యే అర్హత ఎవరికి ఉంది అని అనుకుంటే.. ఖచ్చితంగా అందులో ఇమ్మానుయేల్ పేరు ఎవరైనా చెప్పాల్సిందే. ఎందుకంటే అసలు ఈ సీజన్ ఇమ్మానుయేల్ లేకపోయి ఉంటే మరీ భయంకరంగా ఉండేది. హౌస్‌లోకి అడుగుపెట్టిన తొలిరోజు నుంచి ఈ ఫినాలే వీక్ వరకూ ప్రతిరోజూ అటు హౌస్‌మేట్స్‌ని ఇటు ఆడియన్స్‌ని ఇమ్ము నవ్విస్తూనే ఉన్నాడు. మరోవైపు గేమ్స్, టాస్కుల్లో వాడు కమెడియన్ కాదురా హీరో అన్నంత రేంజులో ఆడి చూపించాడు. ఇక ఎమోషన్స్ విషయంలో కూడా ఇమ్ము ఎంత నవ్వించాడో అంతే ఏడిపించాడు కూడా. అసలు హౌస్‌మేట్స్ అందరితోనూ ఈక్వెల్‌గా మాట్లాడిన ఒకే ఒక్క ప్లేయర్ ఇమ్మానుయేల్. అయితే ఇన్ని చేసినా ఇమ్మానుయేల్ కప్పు కొడతాడా అంటే ఆడియన్స్ మాత్రం లేదనే అంటున్నారు. ఎందుకంటే అర్హత ఉన్నవాడ్ని పక్కన పెట్టేసి ఎలివేషన్స్, పీఆర్ స్టంట్స్, బయట జరిగే హడావిడికే ఎక్కువ గుర్తింపు దక్కుతుంది. ఇది ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా కూడా నిజం. కానీ ఈరోజు ఇమ్మానుయేల్ జర్నీ వీడియో చూస్తే మాత్రం ఆడియన్స్‌కి చిన్న ఆలోచన మాత్రం వస్తుంది. టాప్-5 జర్నీ వీడియోల్లో భాగంగా ముందుగా ఇమ్మానుయేల్ ప్రయాణాన్ని చూపంచాడు బిగ్‌బాస్. ఇందుకోసం గార్డెన్ ఏరియాలో ఫుల్ సెటప్ చేశారు. ఇమ్ము గెలిచిన టాస్కులకి సంబంధించిన వస్తువులు, తన ఫ్రెండ్స్‌తో పంచుకున్న స్వీట్ మెమొరీస్, తన తల్లి హౌస్‌లోకి వచ్చినప్పుడు తీసిన ఫొటోలు.. ఇలా ప్రతిదీ అందంగా సెటప్ చేసి ఇమ్ముకి సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇవన్నీ చూసి ఇమ్మానుయేల్ గాల్లో తేలిపోయాడు. బిగ్‌బాస్ అదిరిపోయింది.. టికెట్ టూ ఫినాలే.. హిప్పో గేమ్.. ఆహా అంటూ మురిసిపోయాడు. మా మమ్మీ ఐ లవ్యూ మమ్మీ.. అంటూ తన తల్లి ఫొటో చూసి ఎమోషనల్ అయ్యాడు. ఇంతలో ఇమ్మానుయేల్ రథంపై నిల్చోండి.. అంటూ బిగ్‌బాస్ తన వీర లెవల్ ఎలివేషన్ స్టార్ట్ చేశాడు. ఇమ్మానుయేల్.. ప్రతి ఒక్క ఎమోషన్ అనుభవంలోకి వస్తేనే జీవితం మరింత నిండుగా ఆసక్తిగా మారుతుంది. బాధ, ఆశ, ఓటమి ఈ ఎమోషన్స్ నుంచి మనుషులు పారిపోవాలని చూస్తారు.. కానీ అది సాధ్యం కాదు.. అందుకే వాటి నుంచి తేరుకోవడానికి రెట్టింపు ఉత్సాహంతో ముందుకెళ్లడానికి మాటిమాటికి మనుషులు కోరుకునే ఎమోషన్ ఆనందం.. దాన్ని తన మన భేదం లేకుండా అందరికీ పంచేవారే ఎంటర్‌టైనర్స్.. వీరికి ప్రేక్షకుల నుంచే కాదు ఆ దేవుడి నుంచి కూడా ఎప్పుడూ ఆశీస్సులు మెండుగా లభిస్తాయి.. దాని నిదర్శనమే మీ ప్రయాణం.. చిన్నప్పటి నుంచి కష్టాలను స్వయంగా అనుభవించినవారికే చిన్న చిరునవ్వు బలం ఎంతో బాగా తెలుస్తుంది.. ఇంట్లో అదే మీ బలంగా ముందుకు సాగారు.. అదే నవ్వును పంచుతూ అందరితో కలిసిపోయారు.. నవ్వులైనా నామినేషన్లు అయినా మాటలే మీ ఆయుధాలు.. తెలివితేటలే మీ గేమ్ ప్లాన్.. మీ ఆటతో మిగతావారి ఆటస్థాయిని కూడా మీరు పెంచారు.. ఇది నాకు చాలా సంతోషాన్నిచ్చింది..

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794